# 1 పేతురు

## పరిచయం

అవసరాన్నిబట్టి ఒక గ్రంథకర్త తాను జీవిస్తుండిన కాలాన్ని ప్రతిబింబిస్తున్నాడు. కాలము ఎంతో గడచినను, రూపములో ఎన్నో మార్పులు కలిగినను ప్రభావితముకాని సత్యములను ఆయన మనకు తెలియజెప్పినప్పటికిని, ఆయన వాటిని సమకాలీన ప్రపంచ పరిస్థితుల సందర్భంలో తెలియజెప్పుచుండును. ఒక గ్రంథకర్త గ్రంథస్థంచేయు ప్రతి విషయం కొంత మేరకు అతని ప్రపంచాన్ని ప్రతిబింబిస్తుంది, కాని అతడు రచించునది ఒక ఉత్తరమైనట్లయితే, గ్రంథకర్త పలుకులు అతడు మరియు అతని తొలి పాఠకులు నివసించిన ప్రపంచాన్ని ప్రతిబింబిస్తాయనే ఆశలు అధికమౌతాయి. ఏదైన ఒక ఉత్తరంలో, రచయిత మరియు అతడు సంబోధించు శ్రోతలు కొన్ని సామాన్య అనుభవాలు మరియు సుపరిచితుల గూర్చి పంచుకొంటారనియు, వారు అవే స్థలాలను మరియు ప్రజలను ఎరిగియుందురనియు ఒకరు సామాన్యంగా ఆశిస్తారు. ఈ హేతువునుబట్టియే, తొలి పాఠకులు రచయిత ప్రపంచం మరియు అనుభవాల గూర్చి ప్రతిబింబించాల్సిన అవసరముండదు, లేదా కొంత మేరకు ఉండవచ్చును. ఏదిఏమైనా, తదుపరి పాఠకుల – వ్యక్తిగతంగా రచయితకుగాని ప్రాథమిక శ్రోతలకుగాని సుపరిచితులుకాని తరువాతి పాఠకుల–విషయంలో పరిస్థితి ఇదైయుండదు.

ఒక ఉత్తరమును చదివిన తరువాత పాఠకులు ఆ ఉత్తరము వ్రాయబడిన పరిస్థితులకు కాలములోను స్థలములోను ఎంత ఎక్కువ అండగా ఉంటారో, రచయిత మరియు అతని తొలి పాఠకులు పంచుకొనిన ప్రపంచాన్ని అర్థంచేసుకోడానికి వారు చైతన్యయుతంగా ప్రయాసపడాల్సిన అవసరం అంత ఎక్కువ నిశ్చయమైనదై యుంటుంది. అది ప్రాచీన కాలంనాటిదైనా ఆధునికమైనదైనా, అది ప్రేరేపింపబడినదైనా కాకున్నా, ఏ ఉత్తరం విషయంలోనైనా, ఇది నిజం. ఆధునిక పాఠకులు పేతురు వ్రాసిన మొదటి పత్రికను చదువునప్పుడు, వారు శతాబ్దాలుగా దొర్లిపోయిన కాలం మరియు నిర్బంధించుచుండిన సాంస్కృతిక సరిహద్దులకు ఆవలి విషయాలు చదువుదురు. గనుక మనము ఈ పత్రిక రచయితను, అతడు జీవించియుండిన కాలాన్ని, మరియు అతడు ప్రస్తుత రచనను రచించడానికి అతనికి ప్రోత్సాహకమిచ్చిన ప్రేరేపణ ఏమిటో తెలిసికొనినప్పుడు, ఈ పత్రిక గూర్చిన మన అవగాహన సంపన్నమైనదౌతుంది.

పేతురు మొదటి పత్రిక మూల గ్రంథ పాఠం గూర్చినవి ఈ క్రింది ప్రశ్నలను మేము మీముందుంచుచున్నాము: వారు తన పత్రికలోని పదములు చదువుదురని ఆశింపబడిన తొలి పాఠకులతో రచయిత ఏ విధమైన సంబంధము కలిగియుండెను? రచయిత నిర్దిష్టమైన ఆ ప్రజలకు నిర్దిష్టమైన ఆ కాలములో రాయడానికి గల కారణాలేమిటి? రచయిత, అతని తొలి పాఠకులు, మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని సంస్కృతిలో అమలగుచుండిన మత సంబంధ నమ్మకములేమై యుండెను? ఆ నాటి ప్రజల సాంఘిక ఉనికికి అత్యావశ్యకాలని భావింపబడిన ఆచారాలూ సాంప్రదాయాలూ ఏమై యుండినవి? రచయిత మరియు అతని పాఠకుల మాతృభాష ఏమైయుండింది? ఆ నాటి ప్రజల జీవనోపాధులు ఏమైయుండినవి?

వారు ఎటువంటి ప్రభుత్వాల అధికారం క్రింద ఉండిరి? ఏ విధమైన సామాజిక వ్యవస్థలు నెలకొని యుండినవి? ఈ ప్రశ్నలలో ప్రతి ఒక్కటి ఇదే విధమైన యింకెన్నో ఆందోళనలకు తావిస్తాయి.

ప్రాచీన కాలం నాటిది మరియు సుదూర స్థలం నుంచి మన చేతికందిన ఏ లిఖితపూర్వకమైన పత్రమునైనను మనము గ్రహించవలసి యున్నట్లయితే, ఇటువంటి సమాచారం కోసం గాలించడం అవసరమౌతుంది. దానికి గల వ్యక్తిగతమైన స్వభావాన్నిబట్టి, ఈ ఉత్తరమును ఈ విధంగా తరచి చూచుట ముఖ్యంగా కీలకమైనదౌతుంది. పేతురు వ్రాసిన మొదటి పత్రిక ఆషామాషీగా రాయబడిన ఒక ఉత్తరమై యుంటుందని మనము అనుకొనుదాని కంటె ఎక్కువ సాంప్రదాయకమైనదిగాను, ఎక్కువ జాగ్రత్తతో కులంకుశంగా రచింపబడినదై యున్నప్పటికిని, అదొక ఉత్తరమే. రచయిత పేతురు మరియు ఆయన సంబోధిస్తున్న శ్రోతల చేత పంచుకొనబడు ప్రపంచంతో మనము ఎంత కూలంకషంగా చిక్కుల్లో చిక్కుకొంటామో – వారు ఏ విషయాన్ని అర్థం చేసుకోవాలని పేతురు ఆశించుచుండెనో దానిని అంత మేరకు మనము అర్థం చేసుకోగలుగుదుము. వారు అర్థం చేసుకోవాలని ఆశింపబడిన విషయాలను మనము అర్థంచేసుకున్నప్పుడు, ఉత్తరము నేటి క్రైస్తవులకు ఉపదేశిస్తుందని ఉద్దేశింపబడిన విధానాలను అంచనావేయుటలో మనము ఒక ముఖ్యమైన అడుగు ముందుకు వేసినవారమౌతాము.

## ఒక ఉత్తరము

కొందరు మరొక విధంగా తర్కించినప్పటికిని, పేతురు వ్రాసిన మొదటి పత్రిక ఒక ఉత్తరమై యున్నది. కొందరు విద్వాంసులు ఈ దస్తావేజులోని ప్రాముఖ్యమైన భాగాలు ప్రాథమికంగా, ఒక ఉత్తరముగా కాదు, కాని ఒక ఆదేశపూరిత కైపొత్తంగా రచింపబడినవనే విషయాన్ని లేవదీసారు. ఒక సిద్ధాంతం ప్రకారం, నూతన క్రైస్తవ విశ్వాసుల ప్రయోజనార్థం అది రోమా పట్టణంలో వ్రాయబడింది. పేతురు వ్రాసిన మొదటి పత్రిక మౌలికంగా, క్రైస్తవ విశ్వాసియై యుండుట అనగా అర్థమేమిటో వివరించిన ఒక దస్తావేజు తొలిత యుండిందని చెప్పబడింది. పేతురు వ్రాసిన మొదటి పత్రిక తొల్దొలుత నూతన విశ్వాసులను బాప్తిస్మమునకు సిద్ధపర్చుట కొరకైన ఒక మార్గనిర్దేశక సంపుటిగా వ్రాయబడిందని కొందరు వాదించారు.[1] అటుతరువాత, భక్తిపరులైన కొందరు క్రైస్తవులు మారుచుండిన పరిస్థితులకు అనువుగా దస్తావేజును ఒక ఉత్తరంగా మార్చుకొని, దానిపై అపొస్తలుడైన పేతురు పేరు పెట్టి, అనేక చోట్ల అనేకులకు పంచారనునది మరొక సిద్ధాంతమై యుండింది. స్పష్టంగా చెప్పుకుంటే, సాంప్రదాయవాదులై యుండిన బైబిలు పండితుల ద్వారా ఈ సిద్ధాంతానికి ఎటువంటి మద్దతైనను లభించలేదు. కాలము దొర్లిపోయిన కొలది, ఉదారతా వాదులలో అధికులు సహితము దీనిని తృణీకరించారు. ఈ పరిస్థితి ఏర్పడుటకు గల హేతువులను ఊహించుకొనుట అంత కష్టమైన పని కాదు.

ప్రేరేపణకు సంబంధించిన ప్రశ్నలు ఎలా వున్నా, రోమా పట్టణం నుంచి వెలువడిన బాప్తిస్మము గూర్చిన ఆదేశములకు సంబంధించిన దస్తావేజు అది పేతురు రాసిన ఉత్తరమను మారు వేషం ధరింపజేయడానికి, అటుతరువాత ఆసియా మైనరులో విస్తరించి యుండిన సంఘాలన్నిటికిని పంచడానికిని, ఎవరినైనా ప్రేరేపించినదేమిటో ఊహించుకొనుట

కష్టం. తొలి పాఠకులు దానిని బాప్తిస్మమను మతపరమైన క్రతువునకు సంబంధించిన ఒక కరదీపికగా సద్వినియోగము చేసికొనవలెనని పేతురు రాసిన మొదటి పత్రికను పంపినవాడు ఉద్దేశించి యుండునట్లయితే, అతడు ఆ ఉత్తరమును మారు పేరుతో ఎందుకు పంపియుంటాడని ఎవరైనా ఆశ్చర్యపడుదురు. ఒక ఉత్తరముగా అగుపించుచున్నది, వాస్తవానికి, మారు వేషంలో నున్న బాప్తిస్మమను క్రతువునకు సంబంధించిన కరదీపికయై యున్నదని తొలి పాఠకులు గుర్తిస్తారని ఈ ఉత్తరమును పంపిన వాడు లేదా పంపిన వారు ఎలా ఆశించియుందురు? ఈ సిద్ధాంతమును బహుగా ప్రచురము చేసినవారు సంతృప్తికరమైన వివరములను సమకూర్చలేదు.

పేతురు వ్రాసిన మొదటి పత్రికలోని అభివందనము, మందలింపులు, ఆదరణనిచ్చు పలుకులు, జ్ఞాపకంచేయుచుండిన విషయాలు, మరియు ముగింపు, ఇవన్నీ కూడ ప్రాచీన కాలం నాటి ఉత్తరములలోని సామాన్యమైన అంశములై యున్నవి. దీనికి తోడుగా, పేతురు మొదటి పత్రిక ఒక ఉత్తరము రూపంలో మనముందుంటున్న రీతినే, అది ఒక ఉత్తరమై యుండిందనుట తప్ప ఈ పత్రిక గూర్చి సంఘము యొక్క ప్రాచీన సాంప్రదాయమునకు ఏమియు తెలియదు. పేతురు మొదటి పత్రిక ఉత్తరముగా ఉన్నట్టు అగుపించుచున్న దాని కంటె ఎప్పుడైనా గాని భిన్నమైనదై యుండినదని నమ్మకుండుటకు ఏ హేతువైనను లేదు. ఏది ఏమైనా, పేతురు మొదటి పత్రిక మౌలికంగా బాప్తిస్మమను మతపరమైన సంస్కారమునకు సంబంధించిన లేదా మతోపదేశమును గూర్చిన ఒక దస్తావేజుగా వచ్చిందని ఎవరైనా సందేహించుట వలన కొన్ని ఆశించని ఫలితాలు తలెత్తాయి. క్రైస్తవుల స్వయం అవగాహనలోని మెలకువతో బాప్తిస్మము యొక్క ప్రాముఖ్యత వైపు వారి సావధానాన్ని అది ఆకర్షించింది.

ఆది క్రైస్తవులకు వారి పరివర్తన అనుభవము గూర్చి, ప్రత్యేకంగా వారి బాప్తిస్మము గూర్చి గుర్తుచేయబడినప్పుడు, అది విశ్వసనీయమైన, దైవభక్తిపూర్వకమైన జీవితం జీవించు నిమిత్తం వారికి ప్రోత్సాహమును మరియు ప్రేరణను కలుగజేయుచుండిన ఒక నిరంతరాయమైన వనరును సమకూర్చిందనేది నిజమే. పౌలు మాటల్లోని, "పునర్జన్మ సంబంధమైన స్నానము" (తీతు 3:5), ఆధునిక అనువాదకులు సాధారణంగా గుర్తించిన దాని కంటె, పేతురు సందేశముతో అత్యధిక సంబంధముగలదై యున్నది. పై దస్తావేజు మౌలికంగా బాప్తిస్మమను క్రతువునకు సంబంధించిన ఒక కైపొత్తంగా వచ్చిందనడానికి నిదర్శనమేదియు లేనప్పటికిని, ఇది నిజం. పేతురు తన పాఠకుల పరివర్తనము/బాప్తిస్మము గూర్చి యిన్ని పర్యాయాలు ప్రస్తావిస్తాడనేది అరుదుగా ఆశింపబడింది (1:3, 23; 2:1, 2; 3:21). వారు బాప్తిస్మము విషయమై ఆలోచన చేయకుండా క్రీస్తును తమ స్వరక్షకునిగాను ప్రభువుగాను అంగీకరించుట గూర్చి ఆలోచించుట, అది పేతురు లేదా ఆతని తొలి పాఠకుల ప్రసక్తిలో లేని విషయమై యుండింది.

## పత్రికలో గల ఐక్యత

పత్రిక, సమరూపత గల దస్తావేజై యుండిందా లేదా, అనగా, అది ఒక్క గ్రంథకర్త చేత ఒక్క సంధర్భము కొరకు వ్రాయబడిందా అని ప్రశ్నించుకొనుట ఎంతైనా ముఖ్యము. పుస్తకము యొక్క ఐక్యత గూర్చి లేవదీయబడిన ప్రశ్నలు సర్వసాధారణంగా 1 పేతురు 4:12 చుట్టూ

తిరుగుతుంటాయి. 1 పేతురు 4:11 ఒక స్తుతిగీతమై యున్నది, ఒక స్తుతి వాంగ్మూలమై యున్నది, ఇటువంటిది ఒక ఉత్తరము ముగింపులో, లేదా ఉత్తరము ముగింపౌతుందనగా, చోటుచేసుకుంటుంది. దీనికి తోడుగా, 4:12–19లోని పాఠకుల శ్రమల గూర్చిన వర్ణన ఎక్కువగా పొడిగింపబడింది మరియు ఇదే పత్రికలో మరొక చోట పేర్కొనబడిన దాని కంటె బహుశా ఎక్కువ తీవ్రమైనదై కూడ ఉండవచ్చును. పేతురు మొదటి పత్రికలో యథార్థమైన ఉత్తరముగా మొదలైన ఒకే ఒక్క భాగము 4:12–5:14 అని కొందరు భావించారు. కొంత కాలం తరువాత, ఎవరో ఒకరు 4:12–5:14ను ఇంతకు మునుపు పేర్కొనబడి అపొస్తలుడైన పేతురు పేరట పంపబడిన బాప్తిస్మమునకు సంబంధించిన దస్తావేజునకు తప్పని సరైన ప్రతిపాదనగా చేర్చారను వాదన సాగుచున్నది.

పేతురు మొదటి పత్రిక అసంపూర్ణమైన భాగాలు మరియు ముక్కలు ముక్కలుగా మొదలయ్యిందను విషయం దీనిని పరిశీలనగా పరీక్షించినప్పుడు విఫలమౌతుంది. మొదటిదిగా, స్తుతిగీతము ఒక దస్తావేజు చివరలోనే ఉండాలను నియమమేదియు లేదు. పౌలు రచించిన అతి సుందరమైన స్తుతిగీతములలో ఒకటి 1 తిమోతి 6:15, 16లో వ్రాసి, తన పత్రికను రచించుట కొనసాగించాడు. పౌలు ఎఫెసీయులకు తన పత్రికను వ్రాస్తూ, ఒక స్తుతి గీతాన్ని రచించడానికి పత్రిక మధ్యలో ఆయన ఆగిపోయాడు (ఎఫెసీయులకు 3:20, 21) ఇంకా, 1 పేతురు 4:12–19లోని శ్రమలను గూర్చిన వర్ణన తీక్షణమైనదై యుండగా, ఇదే పత్రికలో అంతకు మునుపు తన పాఠకుల విశ్వాసం “అగ్ని చేత పరీక్షింపబడిందని” ఆయన రచించినప్పుడు తీవ్రమైన శ్రమను అపొస్తలుడు పరోక్షంగా ప్రస్తావించాడు (1:7).

పేతురు మొదటి పత్రిక, ఒక ఉత్తరము వలె అగుపించునట్లు మౌలికంగా విభిన్న విషయాలు మధ్య మధ్యలో చేర్చబడిన రెండు లేదా మూడు దస్తావేజులుగా వచ్చిందను ఊహాగానం ఒక్కొక్కరి వ్యక్తిగత వాదాలపై ఆధారపడి యుంటుంది. ఇవి నిజమై ఉన్నాయని అంగీకరించడానికి బలవంతము చేయు హేతువులేవియును లేవు. అతడు సంబోధించుచుండిన శ్రోతల మధ్య ఒక నూతన శ్రమా వెల్లువ చెలరేగిందని తెలిసికొనిన తరువాత 4:12–5:14ను పేతురు తన పత్రికను చేర్చాడనేది సాధ్యమే ననిపిస్తుంది, కాని అది కూడ నిశ్చయంగా తెలుసుకోడానికి సాధ్యంకానిదై యున్నది. 4:12–5:14 అపొస్తలుని చేత తాను రెండవసారి తన రచనను చేపట్టినప్పుడు అతనికి తెలియజెప్పబడిన ఒక నూతన సమాచారంగా చేర్చబడి యున్నట్లయితే, అది ఈ పత్రిక యొక్క ఐక్యతకు భంగం కలిగించదు.

## పత్రిక రచించుటకు గల సందర్భము

ఒక ఉత్తరమును అర్థంచేసుకోడానికి రచయిత దానిని ఎందుకు రాసాడో యను అవగాహన కలిగియుండుట కంటె అతి కీలకమైన అంశము అరుదుగా లభిస్తుంది. పేతురు తన ఉత్తరమును ఎందుకు వ్రాసినట్టు? అతడు వారికి ఒక ఉత్తరమును వ్రాయునట్లు చేసినవి, తన తొలి పాఠకులలో ప్రబలియుండిన పరిస్థితులేమై యుండినవి? పేతురు మొదటి పత్రిక మూల గ్రంథ పాఠముతో పాటుగా, బైబిలునకు వెలుపల లభించు చారిత్రాత్మక సమాచారమును జాగ్రత్తగా చదివినట్లయితే, పై ప్రశ్నలకు సమాధానమియ్యడానికి అది

సహాయకరంగా ఉంటుంది. చిన్నవిగా నున్న ఐదు అధ్యాయాలను జాగ్రత్తగా పఠించినట్లయితే ముఖ్యమైన ఒక గమనిక అర్థమౌతుంది: ఈ అపొస్తలుడు గ్రంథస్థం చేసిన విషయాలతో తన పాఠకులు అనుభవించుచుండిన శ్రమలకు ఎంతో గొప్ప సంబంధముండింది. శ్రమ, వాస్తవానికి, ఎఱ్ఱని దారము (యెహోషువ 2:8-24) వలె ఈ పత్రిక యందంతటను కనబడుతుంది.

పేతురు మొదటి పత్రిక వ్రాయబడిన తేదీని మనము తరువాత పుటల్లో పరిశీలనగా చూచి తెలుసుకుందాము, కాని ఇప్పటికైతే ఈ పత్రికను పేతురు బహుశా తొలి శతాబ్దము మధ్య కాలపు అరవైలలో వ్రాసియుండవచ్చునని మనము చెప్పుకుందాము. ఇదే నిజమైతే, అప్పటికి తన పాఠకులలో కొందరు దాదాపుగా ఒక దశాబ్దము లేదా అంత కంటె ఎక్కువ కాలము నాటి క్రైస్తవులై యుండుటకు అవకాశాలున్నాయి. కాలము గడిచిన కొలది వారిలో కొందరు క్రీస్తునందలి విశ్వాసమును వదిలిపెట్టి వెనుదిరిగారు. ఇంతమాత్రమేగాక, విశ్వసనీయమైనవారుగా నిలిచియుండినవారు వారి విశ్వాసములో ఆశింపబడినంత బలవంతులై యుండలేదు. కొందరు నిరుత్సాహపడ్డారు; వారి విశ్వాసం ఊగిసలాడిపోయింది. వారనుభవించుచుండిన శ్రమను క్రైస్తవ అనుభవములోని ఒక భాగంగా కలిపివేయగలుగునట్లు వారికి సహాయం చేయాలను ఉద్దేశంతో పేతురు రచించాడు. వారెదుర్కొనిన శ్రమకు గల హేతువులేమిటో పేతురు వివరించలేక పోయాడు, కాని దేవుడు లోకములో తన చిత్తమును నెరవేర్చుకొనుచున్నాడని వారు తెలుసుకొనుట ఎంతో ముఖ్యమైన విషయమై యుండింది. కొన్ని సందర్భాల్లో, శ్రమ ఆధ్యాత్మికతకు ఒక మిత్రమై యున్నదని రుజువుచేయబడిందని సూచించడానికి అపొస్తలుడు చాలినంత ధైర్యవంతుడై యుండెను. విలువైన లోహము వలె, తన పాఠకులు అగ్ని చేత పరీక్షింపబడుచు మాలిన్యమేమియులేని నిర్మలమైనవారుగా నెగ్గారు (1:7).

వారు యేసు ప్రభువును తమ స్వరక్షకునిగాను ప్రభువుగాను అంగీకరించారని ప్రకటించిన ఒప్పుకోలు ఫలితంగా తోటి క్రైస్తవ సహోదర సహోదరీలు అధికంగా అనుభవించుచుండిన శ్రమ గూర్చి అపొస్తలుడు ఆందోళన చెందుచుండెను. వారు ఇట్టి శ్రమలు అనుభవించకుండునట్లు దేవుడు నిరోధించలేడను ఎటువంటి సందేహమైనను పేతురు మనస్సులో లేదు. అయితే ఆయన ఎందుకు నిరోధించలేదో యను విషయం మాత్రం దేవుడు తన చిత్తమును జరిగించుచుండిన విధానలలో ఒక మర్మంగా దాచబడి యుండింది. ఒక ప్రక్క దేవుడు శ్రమలు కలుగజేయకపోగా, మరొక ప్రక్క శ్రమల ద్వారా ఆయన తన సదుద్దేశములను నెరవేర్చుకొనుచుండెను. మానవుల తిరుగుబాటును మరియు పాపమును దేవుడు తిరస్కరించి అణచివేశాడు, సరికదా దైవభక్తిగలవారు అనుభవించుచుండిన శ్రమల ద్వారా దైవికమైన సదుద్దేశాలు నెరవేరాయి. యేసు శ్రమలు ఒక చక్కని మాదిరిని మిగిల్చాయి (2:21; 3:17, 18; 4:13) ప్రభువు శ్రమ ననుభవించాడు కాబట్టి, ఆయన ప్రజలు సహితము శ్రమలనుభవించుట, అదొక వింతైన విషయమని ఎవరనుకుంటారు?

ఈ ఉత్తరమంతటిలో నాలుగు పర్యాయములు, తన పాఠకుల శ్రమలను పేతురు సూటిగా సంబోధిస్తున్నాడు (1:6-9; 3:13-17; 4:12-19; 5:9, 10). విశ్వాసులు చెరసాలలో వేయబడుచు చిత్రహింసలకు గురిచేయబడుచుండిరని ఈ మాటలు సూటిస్తున్నట్టు అగుపించవు. కాని విశేషంగా, ఇరుగుపొరుగు క్రైస్తవేతరులు ప్రదర్శించుచుండిన

లేదా, బహుశా వారి సొంత కుటుంబికుల నుంచే ఎదురగుచుండిన ఎదురుచూడని ఏహ్యాభావము, అసహనము, మరియు కొండెముల వలన, వారు చికాకుపడుచుండినట్లు అగుపించుచున్నది. తన పాఠకులు అనుభవించినవి ఎటువంటి శ్రమలో, పేతురు ఎన్నడు నిర్దిష్టంగా పేర్కొనలేదు, కాని సంబంధిత సూచనలున్నాయి. 2:12లోను 3:15, 16లోను, వారిని నిందించువారు సిగ్గుపడునట్లు వారు ఘనమైన, మంచి జీవితములు జీవించవలెనని ఆయన వారిని బతిమాలుచున్నాడు. క్రైస్తవేతరులు వారిపై మోపుచుండిన నిందలు వారనుభవించుచుండిన శ్రమలో భాగమై యుండినవనునది ఒక సలహాయై యున్నది. 4:4లో, క్రైస్తవులు అన్యమతారాధికుల ప్రవర్తన ప్రకారం ప్రవర్తించకుండుటనుబట్టి వారి పొరుగువారైన క్రైస్తవేతరులు ఆశ్చర్యచకితులయ్యారని పేతురు చెప్పుచున్నాడు. దీనినిబట్టియే, వారి పొరుగువారు వారిని దుర్భాషలాడారు.

పేతురు పాఠకులు అనుభవించుచుండిన తత్క్షణ శ్రమలు ప్రాణాంతకమైనవై యుండినట్టు అగుపించుటలేదు, సరికదా అట్టి శ్రమలు అధికారపూర్వకమైనవి, పౌర అధికారుల వలన కలుగుచున్నట్టుగా కనిపించలేదు. అట్లయినప్పటికిని, ప్రభుత్వాధికారుల వలన కలుగుచుండిన శ్రమ సంభవింపనై యుండినదని చెప్పుకోడానికి ఈ పత్రికలో సంకేతలున్నాయి. పరిపాలకుల పట్ల తన పాఠకులు మర్యాద చూపవలెనని పేతురు వారిని బ్రతిమలాడినప్పుడు (2:13–17), ఆయన నిజముగానే ఒక నిజమైన సమస్యను తెలుపుచుండవచ్చును. కొందరు క్రైస్తవులు రోమా ప్రభుత్వా పరిపాలనను ధిక్కరించి యుండవచ్చును. క్రైస్తవ్యము శైశవ దశలో ఉండింది. అధికారులు విశ్వసులను నిశితంగా పరిశీలిస్తూ, ఎటువంటి దురదృష్టకరమైన సంఘటన సంభవించినా లేదా, నేరం చేయబడినా వారినే నిందించుచుండవచ్చును. ప్రాచీన కాలములో, ఆధునిక ప్రంచం వలెనే, సంశయాత్మకమైన పరిస్థితులతో ఒక క్రొత్త మతం పుట్టుచుండింది.

ఈ కాలంలో రోమా పట్టణంలోని ప్రభుత్వ యంత్రాంగం క్రైస్తవ్యం గూర్చి ఎక్కువగా పట్టించుకొనుచుండినదని చెప్పుకోడానికి ఆశించినన్ని రుజువులు లేవు. కాబట్టి ఆ రోజుల్లో క్రైస్తవులు పరిపాలానాధికారుల చేత ఎవ్విధంగానైనను, ఎంత తీవ్రంగానైనను హింసింపబడి యున్నట్లయితే, అది స్థానిక పట్టణ న్యాయవాదుల నుంచియే కలిగింది కాని, సామ్రాట్టుల నుంచి లేదా ప్రభుత్వ ప్రాంతీయ పరిపాలకుల నుంచి కాదు. క్రైస్తవులు సంత వీధుల్లో వ్యాపార లావాదేవీలు నిర్వహించకుండునట్లు లేదా పౌర విషయాల్లో పాల్గొనకుండునట్లు స్థానిక అధికారులు వారికి కష్టం కలిగించి యుందురు. ఆర్థిక ప్రతీకారచర్యలు మరియు సామాజిక అధిక్షేపణల మూలమున క్రైస్తవులెవరో సులభంగా గుర్తింపబడుచుండిరి. ప్రభువునందలి విశ్వసమునుబట్టి మూల్యము చెల్లింపబడవలసి యుండిందని ఆయన నామము ధరించినవారు తెలుసుకున్నారు. క్రైస్తవులు వారనుభవించుచుండిన అవమానకరమైన మర్యాదతో వ్యవహరించగలుగుటకు వారికి అవసరమై యుండిన ఆధ్యాత్మిక మూలాధారములను సమకూర్చడానికి పేతురు వారికి తన పత్రికను రచించాడు. వారనుభవించుచుండిన వాటి కంటె తీవ్రమైన పరీక్షలను భవిష్యత్తులో ఎదుర్కొనగలుగునట్లు వారిని సిద్ధపర్చాలను ఉద్దేశంతో ఆయన వారికి వ్రాసాడు.

క్రైస్తవ శ్రమతో పాటుగా, పేతురు వ్రాసిన మొదటి పత్రికను జాగ్రత్తగా చదివినట్లయితే, రచయిత మనస్సులో ఉండిన మరొక ప్రధానాంశమున్నదను విషయం అందులో

బయలుపడుతుంది. అది హింసలు మరియు శ్రమకు, క్రొత్త నిబంధన యందంతటను ప్రతిధ్వనించుచున్న విషయానికి సంబంధించిన ప్రధానాంశమై యున్నది. ప్రభువు తిరిగి రావడం మరియు వారు స్వయాన అనుభవించనై యుండిన మహిమాన్వితము సమీపముగా ఉండింది గనుక వారు తమ విశ్వాసమందు స్థిరులై యుండవలెనని అపొస్తలుడు విన్నవించుకున్నాడు (1:5, 7, 13; 2:12; 4:7, 13; 5:1, 4, 10). వారు సహించిన తప్పులేవైనను వాటన్నిటి విషయంలోను ప్రతీకారము తీర్చబడుతుంది. వారి పక్షమున న్యాయస్థాపమునకు చేయువాడుగాను, లోకమునకు తీర్పు తీర్చు న్యాయాధిపతిగాను ప్రభువు తిరిగి రానైయున్నాడు. తన పాఠకుల నిరీక్షణను పునఃరుద్ధరించడానికి పేతురు ఈ పత్రికను రచించాడు (1:13). ప్రభువైన యేసు క్రీస్తు నందలి విశ్వాస విషయంలో వారెదుర్కొనుచుండిన శ్రమ వలన కలుగుచుండిన మనస్తాపములతో వారు వ్యవహరించగలుగునట్లు వారికి అవసరమై యుండిన బలమునకు మూలధారమై యుండుటకు, ప్రభువైన యేసు క్రీస్తు రెండవ రాకడయందలి వారి నమ్మకము అగత్యమై యుండింది (3:14). అపొస్తలుని తొలి పాఠకులు మరియు ఎదురుచూడబడుచుండిన ప్రభువు యొక్క రెండవ రాకడ, పేతురు మొదటి పత్రికను సమైక్యము గావించుచున్న రెండు ప్రధానాంశములై యున్నవి. ప్రభువు తిరిగి వచ్చినప్పుడు, సమస్త నిరీక్షణలు నెరవేరును మరియు సమస్త సంతోషములు సిద్ధించును (1:6–9).

పేతురు ఈ పత్రికను వ్రాయుటకు గల హేతువును ఈ క్రింది విధంగ క్రోడికరింపవచ్చును: క్రైస్తవుల క్రీస్తు శ్రమలలో పాల్గొనునప్పుడు వారు ధన్యులనే అభయమును వారిలో కలుగజేయవలెనని ఆయన ఆశించుచుండెను (4:14, 16). శ్రమ కలుగుతుందని ఎదురుచూడాల్సిందే. అట్లయినను, లోకమెరుగని విషయాన్ని, అనగా, యేసు ప్రభువుగాను మరియు న్యాయాధిపతిగాను తిరిగి అగుపించునను విషయాన్ని, వారు ఎరిగియుండిరి గనుక వారు పట్టుదలతో ముందుకు సాగుచుండవలెను (1:17; 4:17 చూడుము), ఆయన తిరిగి వచ్చినప్పుడు విమోచింపబడిన వారికి అనుగ్రహింపబడు ఆశీర్వాదములలో వారు పాలుపంచుకొందురు. "వారి విశ్వాసమునకు ఫలముగా" వారు "వారి ఆత్మ రక్షణను పొందుదురని" పేతురు తన పాఠకులకు హామీ ఇచ్చాడు (1:8, 9). పౌలు వలె, పేతురు విషయంలో కూడ, "మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావు" (రోమీయులకు 8:18).

సకల విషయాలను క్రోడీకరించుచు ఈ రెండు ప్రధానాంశములలో నుంచి వెలువడుచుండిన విషయాల ఆధారంగా, క్రైస్తవ జీవితమునకు అతిప్రధానమైనవై యుండిన ఇతర విషయాలను పేతురు సంబోధించాడు. శ్రమ వలన విశ్వాసులంతా నిరాశా దృక్పథంగల వ్యక్తులౌతారేమో అని ఆయన అందోళన చెందుచుండెను. ఇట్టి నిరాశా దృక్పథం వలన, క్రైస్తవుల యెడల లోకము ఇదివరకు ఎలా వ్యవహరించిందో ఇప్పుడు వారు లోకము పట్ల అదే విధంగా ప్రవర్తించునట్లు చేయవచ్చును. గనుక వారు పరిశుద్ధమును సత్‌ప్రవర్తనగల జీవితము జీవించవలెననియు, ఎట్టి పరిస్థితులలోనైనను వారు దైవభక్తిలేని నడవడికకు తావీయకూడదని అపొస్తలుడు వారిని పదే పదే మందలించుచుండెను (2:12; 3:8, 9, 17; 4:3, 15). అబద్ధములను మరియు మోసములను క్రైస్తవులు అమాయకపు నిజాయితీతో ఎదుర్కొనవలసి యుండింది. ద్వేషమును మరియు ఎగతాళి

పట్ల మృదుత్వముతోను, దయతోను ప్రతిస్పందించవలసి యుండింది (3:9). తప్పనిసరిగా శ్రమలు ఎదుర్కొనవలసి వచ్చినట్లయితే, అది ఎన్నడును వారు అన్యాయముగా ప్రవర్తించినందువలన ఎదుర్కొవలసి వచ్చిన పరిస్థితై యుండకూడదని, పేతురు వారిని బ్రతిమలాడాడు (3:17; 4:15). దయ, అణుకువ, మరియు పరిచారము చేయుట, లోకము యొక్క ద్వేషము మరియు అసహనము చేత వారి జీవితములలో నుంచి తొలగింపబడకూడని లక్షణములై యుండినవి. వారు పరిశుద్ధ జనము (1:14-16; 2:9), దేవుని మందిర నిర్మాణములో సజీవమైన రాళ్లు (2:5) అయియున్నారను విషయం తన పాఠకులు జ్ఞాపకముంచుకొనవలెనని అపొస్తలుడు ఆశించాడు. వారు యేసు జీవితమును పోలి సఫలీకృతంగా నడుచుకొనుచున్నారనుటకు పరిశుద్ధత ఒక కొలతయై యుండింది. యేసు అసలైన మాదిరియై, జీవితమునకు సంబంధించిన సమస్త విషయములలో అనుకరించుటకు అసలు సిసలైన నమూనయై యుండెను. ఆయన నోటి మాటల్లో ఏ పాపము లేదు, మనుష్యులు ఆయనను దూషించినప్పుడు, ఆయన బదులు దూషించలేదు (2:21-23). కాబట్టి విశ్వాసుల నోటి మాటల్లో సహితము ఏ పాపము ఉండకూడదు; మనుష్యులు వారిని దూషించినప్పుడు, వారిని బదులు దూషింపకూడదు.

## పత్రిక రచయిత

సువార్తలలో, సీమోను పేతురు అతి ప్రధానమైవాడుగా అగుపిస్తాడు. ఇతర అపొస్తలులలో ఏ ఒక్కరైనను, "యేసు ప్రేమించిన శిష్యుని" తో సహా (యోహాను 21:7), యేసు కథలో పేతురుకు ఉండిన స్థానం కలిగియుండలేదు. "పేతురు" అను పేరు సువార్తలలో సుమారు డెబ్బది సార్లు అగుపిస్తుంది. అదనపు ఇరువదియారు చోట్ల, అత్యధికంగా యోహాను సువార్తలో, "సీమోను" మరియు "పేతురు" అను పేర్లు కలిసి అగుపిస్తాయి. పదిహేడుసార్లు ఈ అపొస్తలుడు కేవలం సీమోను అని సంబోధించబడ్డాడు, మరియు కేఫా అని సువార్తలలో ఒక సారి పిలువబడ్డాడు (యోహాను 1:42). తారతమ్యమునుబట్టి చూడగా, అపొస్తలుడైన యోహాను అతని పేరు పెట్టి కేవలము ఇరువది సార్లు మాత్రమే సంబోధింపబడ్డాడు. యేసును మినహాయిస్తే, సువార్తలలో పేతురుకున్నంత ప్రాధాన్యత యింకెవరికిని లేదు.

సువార్తలలో పేతురు అనగా, ఆతురతతో అతడు పలికిన అనాలోచితమైన సలహా మాటలు, ఊగిసలాడుచుండిన అతని విశ్వాసం, అతని సామాన్య మానవత్వం, పశ్చాత్తాపపూరితమైన అతని నమ్మకం మొ॥ గూర్చి రచింపబడిన కథలు చెప్పుకొనడానికి క్రైస్తవులు ఎన్నడును అలసిపోరు. యేసు వైపు నీళ్ల మీద నడువడానికి మొదలుపెట్టింది పేతురే, కాని అతని విశ్వాసం నిలకడ, ఓర్పు కోల్పోయింది (మత్తయి 14:28-33). యేసు మరియు ఆయన శిష్యులు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతంలో ఉన్నప్పుడు, "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని" యేసును గూర్చి ధైర్యంతో ఒప్పుకున్నాడు (మత్తయి 16:16), అట్లయినను కొంత సేపటి తరువాత బహు తీవ్రంగా గద్దింపబడ్డాడు (మత్తయి 16:23). యేసునకు తీర్పు తీర్చబడుచుండిన సమయంలో పేతురు అక్కడ ఉండినాడు. అతడు యేసును ఎరుగునని బహిరంగంగా ఒప్పుకొనడానికి తరుణం లభించినప్పుడు, నజరేతువాడైన యేసు అంటే ఎవరో అతనికి తెలియదని బొంకాడు (మత్తయి 26:69-75). పేతురు గూర్చిన కథలు గతించిన శతాబ్దములలో వలెనే నేటి విశ్వాసులను

సహితం ఎంతగానో ప్రేరేపిస్తాయి.

సువార్తలు ముగిసినంత మాత్రాన పేతురు గూర్చిన సమాచారం ముగియలేదు. అపొస్తలుల కార్యముల గ్రంథం మొదటి అధ్యాయంలో మనము పెంతెకొస్తు దినాన యేసు మార్గమును ఎరుకచేయడానికి బొత్తిగా మార్పునొందిన అపొస్తలుని ఎదుర్కొంటాము. అపొస్తలుల కార్యములలో రచింపబడినట్టుగా అతడు తొలి సువార్త సందేశమును ప్రకటించాడు, యూదులు దేవుని రాజ్యములో ప్రవేశించడానికి ద్వారములు తెరువబడ్డాయి (అపొస్తలుల కార్యములు 2:14–36; మత్తయి 16:19 చూడుము). అటు పిమ్మట, కొర్నేలీ కుటుంబికులకు సువార్త ప్రకటించుట ద్వారా, విశ్వాసమునకు దారి చూపు ద్వారములను అన్యజనులకు మొదట తెలిపింది ఈయనే (అపొస్తలుల కార్యములు 10; 11). ఆది సంఘంలో ఈతని ప్రాముఖ్యత, ఆతని సాక్ష్యములో ఉండిన నిజాయితీ, మరియు అతనిని వ్యతిరేకించుచుండిన యూదులను ఆతడు ధైర్యముతో ఎదుర్కొనుట, యేసు తన శిష్యుల జీవితములపై ప్రభావితం చేసిన శక్తి గూర్చి మనకు గుర్తుచేయును. యేసు ఇతనికి “బండ” అని వరుసగా గ్రీకు మరియు అరమెయిక్ భాషల్లో అర్థమిచ్చు “పేతురు” లేదా “కేఫా” అని నామకరణం చేయుటలో (యోహాను 1:42) గల యేసు జ్ఞానమును మనము అపొస్తలుల కార్యములలో చూడవచ్చును. సుమారు మూడు సంవత్సరముల కాలములో యేసు అస్థిరుడైన జాలరిని బలమైన దుర్గముగా మార్పు చెందించాడు. యేసును గూర్చిన కథలో మాత్రమే కాదు గాని అపొస్తలుల కార్యములలో వ్రాయబడినట్టుగా ఆది సంఘమును గూర్చిన కథలలో కూడ సీమోను పేతురను వాడు సంబంధిత వృత్తాంతములో ప్రాముఖ్యంగా అగుపించుచున్నాడని మనము గమనిస్తాము.

సువార్తలలోను మరియు అపొస్తలుల కార్యములలోను పేతురుకు గల ప్రాముఖ్యతను గమనించు సంధర్భములో, ఈ అపొస్తలుడు రచించిన రెండు పత్రికలు కొన్ని పర్యాయాలు పక్కనబెట్టేయబడుట, క్రొత్త నిబంధన పుస్తకములలో దాదాపుగా మర్చిపోబడుట అనేది ఒక వింతైన విషయంగా ఉంటుంది.[2] హెబ్రీ పత్రిక మరియు ప్రకటన గ్రంథములకు నడుమ నలిగిపోతూ యాకోబు, పేతురు, యోహాను, మరియు యూదా మొ॥ సర్వజనోపకరమైన పత్రికలు (సాధారణ పత్రికలు, అని మనము ప్రత్యామ్నాయంగా పిలుచుకొనునవి) కోల్పోబడినట్టుగా అగుపిస్తుంది. బహుశా పౌలు రచించిన పత్రికల శక్తి మరియు పేతురు పత్రికలు పరస్పరంగా అలక్ష్యము చేయబడుటలో అవి వహించిన అమితాశ్చర్యమును గొలుపు పాత్ర ఇందుకు హేతువై యుంచవచ్చును. ఇట్టి అలక్ష్యమునకు హేతువేదైనను, పేతురు మొదటి పత్రిక క్రైస్తవుల వారసత్వ స్వాస్థ్యములో ఒక ముఖ్యమైన భాగమై యున్నది. ఈ పత్రికను ప్రార్థనాపూర్వకంగా అధ్యయనం చేసినట్లయితే అది క్రైస్తవ విశ్వాసమును తప్పక సంపన్నం గావిస్తుంది. ఈ పత్రిక సందేశం దాని రచనకు హేతువైన మొదటి శతాబ్దము నాటి ప్రపంచాన్ని అతిశయింపజేస్తుంది.

పత్రికలోని ప్రారంభ వాక్కులు గ్రంథకర్తను మనము ఆశించగలుగునంత స్పష్టంగా గుర్తిస్తాయి. ఈ పత్రిక “పేతురు, యేసు క్రీస్తు అపొస్తలుడైనవాడు” రచిస్తున్నాడు. ఈ సాక్ష్యము మరియు రెండవ శతాబ్దము నాటి సంఘము యొక్క సామాన్య సాక్ష్యము ఆధారంగా, ఈ పత్రిక రచయిత మనము సువార్తలలోను మరియు అపొస్తలుల కార్యముల పుస్తకంలోను ఎదుర్కొను ఈ పేరున్న పేతురేనా అని కొందరు సందేహించారు.[3] అనుకున్నట్టుగానే,

సందేహకులుండినారు, కాని ఈ పత్రిక రచయిత సీమోను పేతురే అని రూఢిపర్చు రుజువు అమితాశ్చర్యమును గొలుపుతుంది.

పేతురే ఈ పత్రిక రచయితయై యుండడని సందేహించినవారు, దానిలోని శ్రేష్ఠమైన సాహిత్య సంబంధ నాణ్యత గలిలయలో నుంచి వచ్చిన ఒక జాలరి ఇంత చక్కగా వ్రాయగలడా అని మనము ఆశించగలిగిన దాని కంటె ఉత్తమంగా ఉన్నదని తర్కించారు. పేతురు రోమా పట్టణంలో మరణించినప్పటి 60 సంవత్సరముల మధ్యకాలంలోని సంఘము ప్రగతి పథంలో కొనసాగుచుండిన పరిస్థితిని ఈ పత్రిక ప్రతిబింబిస్తుందని కూడా వారు వాదించారు.[4] దీనికి తోడుగా, ఈ పత్రిక రచయిత అపొస్తలుడైన పేతురే అయియున్నట్లయితే అతడు తన విన్నపములను కచ్చితంగా అతడు ప్రభువుతో కలిగియుండిన తన వ్యక్తిగత సంబంధములను పోలుస్తూ రచించేవాడే అని కొందరు వాదిస్తారు.

పేతురు మొదటి పత్రికలో గల గ్రీకు భాష కొన్ని క్రొత్త నిబంధన పుస్తకములలో గల దాని కంటె ఉత్తమంగా ఉన్నదను విషయం మాత్రం తథ్యం. ఏది ఏమైనా, సిల్వాను/సీలా అతని లేఖకుడై యుండెనని పేతురు అంగీకరిస్తున్న వాస్తవమును మనము పట్టించుకొనకుండా ఉండకూడదు (5:12). సీలా అపొస్తలుల కార్యములు 15:22లో తొలిసారి పరిచయము చేయబడుచున్నాడు. అతడు యూదీయ క్రైస్తవుడై యుండెను, కాబట్టి అతనిపేరు బొత్తిగా గ్రీకు మరియు రోమా భాషల కలయికగా కనబడుతుంది. సీలా పండితుడును, ఒక ప్రవక్తయునై యుండిన క్రైస్తవుడై యుండెనని, ఈ సున్నితమైన ఉత్తరమును యెరూషలేము సంఘము నుంచి విశ్వాసులై యుండిన అన్యజనుల యొద్దకు అతి జాగ్రత్తతో మోసికొని వెళ్లడానికి అతడు చేపట్టిన బాధ్యత (అపొస్తలుల కార్యములు 15) మరియు థెస్సలొనీకయులకు రెండు పత్రికలను రచించుటలో అతడు పౌలుతో సహకరించాడనే వాస్తవము (1 థెస్సలొనీకయులకు 1:1; 2 థెస్సలొనీకయులకు 1:1) సూచిస్తున్నాయి. విషయం ఇలా వున్నప్పుడు, పేతురు మొదటి పత్రిక రచింపబడుటలో గల అతని పాత్ర ఆ పత్రికలో గల ఉత్తమమైన గ్రీకు భాషాశైలికి హేతువు కాగలదు.[5] పేతురు నోటితో చెప్పుచుండగా సిల్వాను లిఖించుచుండినవాడై యుండి, పేతురు నోటిమాటలను అతడు సవరిస్తూ చక్కని భాషలో రచించినప్పటికిని, ఎటొచ్చీ అది పేతురు వ్రాసిన పత్రికయే ఔతుంది. సీలా ఒక ప్రవక్తయై యుండెను (అపొస్తలుల కార్యముల 15:32) గనుక, పత్రికలని ప్రతి మాటను పేతురే వ్యక్తిగతంగా పలుకుటకు అతడు ప్రేరేపింపబడినాడని రూఢిపర్చుకొనుటకు ఎక్కువగా ప్రయాసపడవలసిన పనిలేదు.

ఇకపోతే, పేతురు గ్రంథకర్తృత్వము గూర్చిన ఇతర ఆక్షేపణలకు సంబంధించినంత వరకు, పేతురు మొదటి పత్రిక 60 సంవత్సరముల మధ్య కాలము నాటి తరువాత కాలమును సూచిస్తుందని కచ్చితంగా చెప్పుకొనగలుగుటకు, మొదటి శతాబ్దములో ఆసియా మైనరు ప్రాంతములోని ఆది సంఘము యొక్క అభివృద్ధి ఎలా వుండిందో దాని గూర్చి మనకు చాలినంతగా తెలియదు. ఈ అపొస్తలుడు క్రీస్తుతో తాను కలిగియుండిన వ్యక్తిగత సంబంధమును గూర్చిన పోలికలను పేర్కొనకపోవుటకు గల హేతువేమిటో మనం చెప్పలేము. ఏది ఏమైనా, "క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని" అని అతడు తనను గూర్చి తానే సంబోధించుకొనుచున్న విషయాన్ని మనము గమనించాలి (5:1; 2:22, 23 చూడుము). ఇది సరిపోతుంది. మన ముందున్న నిదర్శనమునబట్టి, ఈ పత్రిక అపొస్తలుడైన పేతురు

చేత వ్రాయబడలేదేమో అని సందేహించడానికి ఎటువంటి హేతువైనను లేదు.[6]

## గ్రహీతలు నివసించుచుండిన స్థలం

పేతురు గూర్చి పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక మరియు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో పేర్కొనిన సంక్షిప్తమైన సాదృశ్యమును మినహాయిస్తే, క్రొత్త నిబంధనలో పేతురు గూర్చిన ప్రస్తావన చివరిసారి అపొస్తలుల కార్యము 15వ అధ్యాయంలో కలదు.[7] యెరూషలేము సమావేశము అని పిలువబడిన కూటములో, దాదాపు క్రీ.శ. 50లో అపొస్తలుడు మాటలాడాడు. అతని గూర్చి అపొస్తలుల కార్యములలో మనము ఇంతకు మించి తెలియదు. అలాగైతే క్రీ.శ. 50 మరియు 67ను – పేతురు మరణించింది దాదాపు ఈ సంవత్సరములోనే – మధ్య నున్న పదిహేడు సంవత్సరముల కాలవ్యవధిలో ఈ అపొస్తలుడు ఏమి చేయుచుండినట్టు? పౌలు కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో పేతురు గూర్చి వ్రాసిన ప్రస్తావన ఆశపెట్టి బాధించేదిగా కనబడుతుంది. కొరింథు పట్టణంలో ఉండిన గుంపులలో "మేము పేతురు పక్షమువారమని" చెప్పుకొనుచుండిన ఒక గుంపువారుండిరి (1 కొరింథీయులకు 1:12). పేతురు కొరింథు పట్టణానికి వెళ్లియుండెనా? అతడు వెళ్లియుండిన విషయాన్ని పౌలు స్పష్టంగా చెప్పడం లేదు. "మేము పేతురు పక్షమువారమని" చెప్పుకొనుచుండినవారు బహుశా యెరూషలేము నుంచి గాని లేదా ఏదైన ఇతర చోట నుంచి గాని వచ్చినవారై యుండవచ్చును. కొరింథులో "మేము క్రీస్తు పక్షమువారమని" చెప్పుకొనుచుండినవారు కూడా ఉండిరని మనము గమనించనగును. యేసు కనీసం భౌతికంగానైనా, నిజముగా ఆ పట్టణానికి వెళ్ళియుండలేదు. పేతురు కూడ వ్యక్తిగతంగా ఆ పట్టణానికి వెళ్ళియుండెనో లేదో చెప్పరాదు, కాని పౌలు పరోక్షంగా పేర్కొనడం చూస్తే పేతురు పాలస్తీనా పొలిమేరలకు ఆవల చురుకుగా పనిచేయుచుండెనని తెలియుచున్నది. పౌలు వలెనే, పేతురు కూడ, ఒక సంచార ప్రేషితుడై యుండెనని చెప్పుకొనడానికి 1 కొరింథీయులకు 9:5 అదనపు నిరదర్శనమును సమకూర్చుచున్నది.

పేతురు ఆసియా మైనరులో సమయము గడిపాడని మనము కొద్దిగొప్ప నమ్మకంతో చెప్పుకొనవచ్చును. తన ఉత్తరము నాలుగు పెద్ద రోమా ప్రభుత్వ ప్రాంతములకు, అనగా ఆధునిక టర్కీ దేశములోని అధిక భాగమునకు, రచింపబడిందని ఉద్దేశించాడు. 1 పేతురు 1:1లో పొంతు మరియు బితునియ ప్రదేశముల పేర్లు వెవ్వేరుగా పేర్కొనబడి యుండగా, క్రీ.పూ. మొదటి శతాబ్దము మధ్య కాలములో చక్రవర్తియైన పోంపె ఈ ప్రదేశమును వ్యవస్థీకరంచినప్పుడు ఈ రెండు ప్రాంతములు రోమా ప్రభుత్వములోని ఒక్క ప్రాంతముగా కలుపబడినవి. పేతురు వారికి ప్రత్యక్షంగా సుపరిచితుడై యుండెను గనుక ఈ ప్రాంతములలో చెదరిపోయిన సంఘములకు పేతురు రచించాడని అనుకొనడం సహేతుకమే. బహుశా పేతురు చేపట్టిన మిషనెరీ ప్రయాణాలు కూడా పౌలు తన మిషనెరీ ప్రయాణాలు కొనసాగించుచుండిన అదే సమయంలో కొనసాగియుండవచ్చును. పేతురు మరియు అతని జతపనివారు ఆసియా మైనరులోని విస్తృతమైన ప్రదేశాల్లో సంఘములను స్థాపించి యుండినట్లయితే, అతడు తన ఉత్తరమును "పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ అను దేశములయందు చెదరిన వారిలో చేరిన యాత్రికులకు శుభమని చెప్పి వ్రాయునది" అని చెప్పుటకు అది హేతువౌతుంది (1:1, 2).

ఈ ప్రాంతముల జాబితాలోని వరుస క్రమము ప్రాముఖ్యతను సంతరించుకొన్నదై యుంటుంది. సిల్వాను/సీల (5:12) లేదా ఎవరో ఇతర క్రైస్తవ సందేశకుడు, పొంతు దేశమునకు మధ్యఉత్తరమున నున్న నల్ల సముద్ర తీరమున గల సినోప్ అను గ్రీకు నగరమునకు ఓడలో ప్రయాణం చేసి వెళ్లియుండును. అతడు ఈ ప్రాంతము గుండా దక్షిణమునకు గలతీయ ప్రాంతమునకు ప్రయాణంచేసి, అచ్చటి నుంచి ఆగ్నేయ దిశగా కప్పదొకియ నగరమునకు వెళ్లి, అటుతరువాత రెట్టింపు దూరం వెనుకకు మళ్లి ఆసియా ప్రాంతమునకు వచ్చి, అక్కడ నుంచి ఉత్తర దిశగా బితునియకు వెళ్లి, అచ్చటి నుంచి మరొక పర్యాయము ఆ ప్రాంతములోని ఓడ రేవుల్లో ఒక చోటి నుంచి ఓడ ప్రయాణంచేసి యుండవచ్చును. (***ఆసియా మైనరులో 1 పేతురు ప్రసరణకు*** సంబంధించిన పటమును చూడుము.) ఈ వార్తాహరుడు వెళ్లిన ప్రతి చోట, అతడు విశ్వాసులను కనుగొని వారికి పేతురు రచించిన ఉత్తరములోని మాటలు చదివి వినిపించి యుండును. ఇంతటి తొలి దినాల్లోనే ఆసియా మైనరు యందంతటను క్రైస్తవులు చెదరిపోయి యుండిరనే విషయం గమనార్హమైనదై యున్నది.

పేతురు సంబోధించుచుండిన ప్రదేశములు సువిశాల భౌగోళిక విస్తీర్ణము కలుపుకొనబడినవై యున్నవి. ఆ యా ప్రాంతములలోని ప్రజలు విభిన్న సామాజిక, జాతి, మరియు భాషా గుంపులకు చెందినవారై యుండిరి. రోమీయుల ప్రభుత్వ పరిపాలనాధికారం అంతకంతకు ముందడుగు వేయుచుండిన పరిస్థితుల్లో, పాశ్చాత్య ప్రదేశాలు, ఆసియా మరియు బితునియ, క్రైస్తవ్యము వచ్చుటకు అనేక సంవత్సరముల క్రితమే వారి చివరి రాజుల చేత రోమీయులకు దాన పత్రం ద్వారా అప్పజెప్పబడి యుండెను. పొంతు, గలతీయ, మరియు కప్పదొకియ ఈ సామ్రాజ్యములోనికి యుద్ధములో గెలుపొందుట ద్వారా కలుపుకొనబడినవి.

రోమీయులు ఆసియాను క్రీ.పూ. 133లో కలుపుకొనిన తరువాతి తొలి దశాబ్దాముల కాలములో, ఈ ప్రాంతము రోమా ప్రభుత్వ సుంకపు గుత్తేదారుల చేతుల్లో బహు భయంకరమైన శ్రమ నెదుర్కొన్నది. రోమా ప్రభుత్వాధికారాన్ని ఎదిరించడానికి ఒక తరుణం దొరికినప్పుడు, ఆ ప్రాంతపు ప్రజలు దానినొక సానుకూల సదవకాశంగా పరిగణించారు. క్రీ.పూ. 88 తరువాత దాదాపు రెండు దశాబ్దముల వరకు, మిత్రిడేటు VI, పొంతును పరిపాలించుచుండిన రాజు, ఆ ప్రదేశమంతటిని యుద్ధ వాతవరణంలో ముంచెత్తాడు. ఆసియాలోని అత్యధిక పట్టణాలు రోమా ప్రభుత్వానికి విరోధంగా పొంతు రాజుతో చేతులు కలిపాయి. క్రీ.పూ. 60 సంవత్సరములలో, అతడు మిత్రిడేటుల విషయంలో ఏదో ఒక నిశ్చయపూర్వకమైన పరిష్కారాన్ని కనుగొనవలసిందని రోమా ప్రభుత్వ మహా సభ పోంపెను నియమించింది. కాబట్టి ఈ రోమా ప్రభుత్వ సైనికాధికారి రాజైన పొంతును తరిమికొట్టాడు, ఆసియా దక్షిణ తీరములో పరరాజ్యాల చేత పరివేష్ఠితమై యుండిన ప్రదేశాలను లొంగదీసుకున్నాడు, దాదాపు పేతురు తన ఉత్తరము వ్రాసినప్పటి అవే ప్రాంతీయ పొలిమేరలతో ఉపఖండమును వ్యవస్థాపించాడు. మిత్రిడేటులతో సహకరించిన పట్టణ ప్రజల పట్ల రోమా ప్రభుత్వం బహు క్రూరంగా ప్రవర్తించింది. క్రీ.పూ. 75లో, బితునియను పాలించిన చివరి రాజు తన రాజ్యాన్ని రోమా ప్రభుత్వ మహా సభకు దానపత్రిక ద్వారా ప్రదానం చేసాడు.

మిత్రిడేటుల దాడి తరువాత ఆసియా మైనరులోని పట్టణాలు సమాధానమును కాంక్షించాయి, కాని వారికి తెరిపి లభించలేదు. క్రీ.పూ. 44లో కైసరు హత్యచేయబడిన పిమ్మట రోమా పట్టణంలో అంతఃకలహములు చిత్తశుద్ధితోను తీవ్రంగాను మొదలయ్యాయి. రోమా సైనికాధికారులు మరియు రాజనీతిజ్ఞులు వారి సొంత సైన్యాల ఆర్థిక అవసరాల కోసం ఆసియాలోని పట్టణస్థులపై నిర్దయగా పన్నులు విధిచారు. యుద్ధములు ముగిసిన మీదట, క్రీ.పూ. 27లో అగస్తు చక్రవర్తిగా తలెత్తాడు. రోమా పట్టణ యుద్ధ దేవత జేను యొక్క ఆలయ తలుపులకు తాళాలువేసి, రోమా పరిపాలనా శాంతిని (Pax Romana) వ్యవస్థాపించింది ఇతడే. తీవ్రముగా దూషింపబడుచుండిన పన్నుల విధానాన్ని ఆగస్తు ఆపివేసాడు, ఆసియా మరియు బితునియ పట్టణములు స్థిరమైన ప్రభుత్వాలను నెలకొల్పుకొనునట్లు వాటికి తోడ్పడ్డాడు. ఇంత కాలం వారెదుర్కొన్న అశాంతి పరిస్థితుల మూలాన అలసిసొలసి యుండిన ఆసియా వాస్తవ్యులు అతనిని దేవుడుగా భావించారు. సార్వభౌమాధికారంతో కూడుకొని యుండిన అగస్తు పరిపాలన మొదలుకొని పేతురు తన మొదటి పత్రికను రచించినంత వరకు గడిచిన వంద సంవత్సరముల వ్యవధిలో, ఆసియా తన పూర్వ శ్రేయస్సును పునఃరుద్ధరించుకున్నది. గనుక అది సామ్రాజ్యములోని ఒక ప్రశస్తమైన ఆభరణంగా నిలిచిపోయింది.

ఆసియా మరియు బితునియ/పొంతు ప్రాంతములలోని రోమా ప్రభుత్వాధికారులు మహా సభ చేత నియమింపబడ్డారు. వారు సామంత పాలకులని పిలువబడ్డారు ఎందుకనగా వారు రోమా పట్టణంలోని సామ్రాజ్యాధికారి పక్షంగా, అనగా ప్రధాన కార్యనిర్వాహక కార్యాలయము పక్షంగా పరిపాలించుచుండిరి సామంత రాజుల పరిపాలనా వ్యవధి, ఒక సంవత్సరం. ఈ ఒక్క సంవత్సరంలో వారికి చేతనైనంత సంపన్నులు కావాలని ఆశించుచుండిరి, వాస్తవానికి, వారు అధికారంలో ఉండిన కాలంలో సంపన్నులగుచుండిరి. అపొస్తలుల కార్యముల పుస్తకంలో ఇద్దరు సామంత రాజులు పేర్కొనబడి యున్నారు, సెర్గి పౌలు (అపొస్తలుల కార్యములు 13:7) మరియు గల్లియోను (18:12). ఆసియా మరియు బితునియ/పొంతు వంటి పూర్వపు, సమాధానముతో నిండుకొని యుండిన సామంత రాజ్యాలు, మహా సభ సామంత రాజ్యాలని పిలువబడినవి ఎందుకనగా అవి రోమా మహా సభ కార్యనిర్వహణాధికారం క్రింద ఉండినవి. ఈ రెండు సామంత రాజ్యాలలో గ్రీకు భాష మాటలాడు అసంఖ్యాక పట్టణములుండినవి. మొదటి శతాబ్దంలో, ఒకనికి రోమా మహా సభ ప్రదానం చేయడానికి ఆసియాకు సామంత రాజుగా నియామకం చేయుటకు మించిన ఉన్నతమైన హోదా మరొకటి లేకుండెను.

కొంత కాలం వరకు గలతీయ మరియు కప్పదొకియ భూస్వాముల అధికారం క్రింద ఉండినవి, మహా హేరోదు పాలస్తీనా ప్రాంతాన్ని ఎక్కువగా పరిపాలించింది ఈ హోదాలోనే. క్రీ.పూ. 25లో, గలతీయ రోమా సామంతరాజ్యంగా ఏర్పాటు చేయబడింది. క్రీ.శ. 17లో కప్పదొకియ విషయంలో కూడ ఇదే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండు సామంత రాజ్యాలు, గలతీయ మరియు కప్పదొకియ, ప్రత్యక్షంగా చక్రవర్తి పరిపాలనాధికారం క్రింద ఉండినవి. అవి సామ్రాజ్య పొలిమేరకు అతి సమీపముగా ఉండినందు వలన, రోమా సైన్యసమూహములు దానికి దగ్గరలో మోహరింపజేయబడినవి. ఈ సైన్యసమూహము యొక్క రాజభక్తి చక్రవర్తి యెడల ఉండింది, మహా సభ పట్ల కాదు. గలతీయ మరియు కప్పదొకియ

వంటి ప్రాంతములు పాలింపబడునట్లు చక్రవర్తి తన ప్రతినిధులైన రాయబారులను పంపించుచుండెను. అవి సామ్రాజ్యాభిమానమైన ప్రదేశములని పిలువబడెను.


క్రీ.పూ. రెండవ శతాబ్దములో వలసగా వచ్చి సామ్రాజ్యములోని ఉత్తర భూభాగంలో స్థిరనివాసమేర్పరచుకొని నివసించుచుండిన గౌలు తెగ ప్రజల నుంచి గలతీయకు ఆ పేరు వచ్చింది. సామ్రాజ్యములోని దక్షిణ ప్రాంతములో, అంతియొకయ మరియు లుస్త్ర వంటి పట్టణములుండినవి, వాటి పరిపాలన మరియు భాష, గ్రీకులు మరియు రోమీయులు కలిసియుండినవిగా గుర్తింపబడినవి. కప్పదొకియ, ఉప్పునీటికయ్యయై యుండిన ప్రదేశం. ఈ ప్రాంతములో గ్రీకులు మరియు రోమీయులు మిళితమై యుండిన ముఖ్యమైన పట్టణములు లేకుండెను. కప్పదొకియలోని ప్రజల్లో అధిక సంఖ్యాకులు గిరిజనుల జనవాస విధానంలో ఏర్పాటుచేయబడిన చిన్న చిన్న గ్రామాల్లో నివసించుచుండిరి.

సాధారణంగా, రోమీయ ప్రభుత్వాధికారి, అతడు సామంతరాజైనా లేక సామ్రాట్టు యొక్క ప్రతినిధియైనా, సామ్రాజ్యములోని సాధారణ ప్రజల దైనందిన జీవితంలోని విషయాల్లో అప్రధానమైన పాత్ర వహించుచుండిరి. పట్టణ ప్రజలు వారి ప్రజా భవనములను తామే నిర్వహించుకొనుచుండిరి, రక్షక భట దళములుగా ఏర్పడుచుండిరి, ప్రజా పనుల కొరకైన పన్నులు మరియు రోమా ప్రభుత్వ కప్పమును వసూలు చేయుచుండిరి. వారు నానావిధ బృందముల చేత పర్యవేక్షింపబడుచుండిరి, ఒకరు – ప్రజా సంబంధమైన పనులు, మరొకరు – వ్యాపార లావాదేవీలు, ఇలా యింకెందరో. సకల ప్రదేశల్లో సమాధానము నెలకొని, పన్నులు సక్రమంగా కట్టబడుచుండినంత వరకు, ప్రభుత్వ పరిపాలనా కేంద్రమైన రోమా పట్టణం నుంచి సహాయం అందుతుందనిగాని లేదా జోక్యం కలుగజేసుకొనబడుతుందని గాని మిగతా పట్టణములు ఆశించలేదు మరియు పొందనూ లేదు. సంపన్నంగా వర్ధిల్లుచుండిన ఆసియా మరియ బితునియ/పొంతు వంటి ప్రదేశాల్లో, సామ్రాజ్యము యొక్క పొలిమేరల లోపలనే, స్థిరంగా ఉండునట్లు నియమింపబడిన సైన్యసమూహములు లేకుండెను మరియు రోమా సైనికులు కొద్ది మంది మాత్రమే ఉండిరి. రోమా పట్టణమునకు అధికారము ఉండిందనియు, అవసరమైతే అట్టి అధికారాన్ని వినియోగించుటకు వెనుకంజవేయదను ఎరుక, ఆ యా ప్రదేశాల్లోని ప్రజలు త్వరలోనే రోమా ప్రభుత్వ దబాయింపులకు నిరాక్షేపంగా సమ్మతించుటకు అదే సరిపోతుంది. 2:13–17లోని పేతురు మాటలు బహుముఖ ఏర్పాట్లతో కూడిన ప్రభుత్వ పరిపాలనా పద్ధతులుగల నేపథ్యమును దృష్టిలో ఉంచుకొని రచింపబడినవి. ఈ ప్రభుత్వాధికారులలో కొందరు రోమీయులై యుండిరి, యింకొందరు స్థానికులై యుండిరి.

పేతురు మొదటి పత్రిక యొక్క ప్రారంభ వాక్కులలో పేర్కొనబడిన ఆ యా ప్రాంతాల్లోని సంస్కృతులు, మతములు, మరియు ఆర్థిక పరిస్థితులు అనేక వర్గాలకు సంబంధించినవై యుండినవి. పట్టణాల్లో అక్కడక్కడ గ్రీకు సంస్కృతులు అమలులో ఉండినవి. ఆసియా మరియు బితునియ మరియు పొంతు కోస్తా ప్రాంతముల యందంతటను అనేక పట్టణములుండినవి మరియు అవన్నియు సంపన్నముగా వర్ధిల్లుచుండినవి. గలతీయ మరియు కప్పదొకియ పట్టణములలోని ప్రధాన స్థలాల్లో నగరములు కొద్దిగా ఉండినవి మరియు అవి చిన్న చిన్న నరగములై యుండినవి. పేతురు, పౌలు వలెనే, పట్టణాల్లో క్రీస్తును ప్రకటించుటపైనే తన తొలి ప్రయాసములను కేంద్రికరించాడని అనుకొనుట

సహేతుకమే ఔతుంది. వ్యాపార మార్గాల ప్రక్కన ఉండిన పట్టణాల్లో అనగా, సువార్త తొలుత ప్రకటింపబడిన చోట్లలో సమాజమందిరములు ఉండుట సంభవమే. మొట్టమొదట క్రీస్తు నంగీకరించినవారు తరచుగా సమాజమందిములకు హాజరగుచుండినవారై యుండిరి, మరియు వారి గూర్చిన తదుపరి చర్యలను భక్తిగల అన్యజనులు చేపట్టుచుండిరి, ఈ అన్యజనులలో కొందరు, యూదీయ విధానములను గౌరవించుచుండిరి గనుక సమాజమందిరముల లోనికి క్రైస్తవ ప్రబోధకులు ప్రవేశింపక మునుపే వారు తరచుగా సమాజమందిరములకు హాజరగుచుండిరి. క్రీస్తునంగీకరించిన తన పాఠకులలో కనీసము కొందరైనా అన్యమతారాధికుల నేపథ్యముగలవారై యుందురని పేతురు మాటలు స్పష్టంగా తెలుపుచున్నవి (1:14, 18).

పేతురు పత్రికను పఠించుచుండిన వారితో కూడ నివసించుచుండిన వారిలో అధిక సంఖ్యాకులు అనేక దేవతలను ఆరాధించుచుండిరి. వారిలో కొందరు సాంప్రదాయికమైన గ్రీకు సర్వదేవతా మందిరములకు సంబంధించిన దేవతలై యుండిరి, కాని ఇతరులు *మా, మెన్,* లేక *సైబిలి* వంటి వింతైన పేర్లు గలవారు దేశవాళీ దేవతలై యుండిరి. ఒక స్థాయిలో మత సంబంధమైన ఈ అభ్యాసములు మంత్రవిద్య మరియు మూఢనమ్మకాలుగా మారిపోయాయి. పేతురు పేర్కొనుచున్న స్థానిక ప్రజల్లో మూఢ నమ్మకాలు ఎంత విస్తృతంగా విస్తరించియుండినవో వెల్లడిచేసేవి ప్రాచీన ప్రపంచంలో నిలిచిపోయిన ఎంతో గొప్ప రుజువులున్నాయి. పుణ్య ఊటలు, పవిత్ర చెట్ల తోపులు, మరియు దయ్యములు మరియు ఆత్మలు తరచుగా దర్శించుచుండిన స్థలాలు ప్రతి చోట ఉండినవి. కొన్ని స్థలాల్లో ప్రజలు రోగముల నుంచి స్వస్థత నొందుచుండిరని భావింపబడింది. ఇతర స్థలాల్లో, ఒకడు వాని శత్రువుకు విరోధముగా ఏదైన ఒక శాపమును ఒక పలక మీద వ్రాసి, దానిని భూమిలో పాతిపెట్టినట్లయితే, అటుతరువాత లోకాతీతమైన ఆత్మలు వచ్చి




ఆసియా మైనరులో పేతురు మొదటి పత్రిక ప్రసారమైన పట్టణములు (పటము)

వాని ఆదేశముల మేరకు పనులు చేయునని ఆశించుచుండిరి. ఎఫెసీ పట్టణ పౌరులు, పౌలు ప్రబోధముల చేత ప్రభావితమైనవారు మంత్ర విద్య గల పుస్తకములు ఎన్నో తీసికొని వచ్చి వాటిని కాల్చివేసారని క్రొత్త నిబంధనను అధ్యయనము చేయు విద్యార్థులు జ్ఞాపకము చేసికొనవచ్చును (అపొస్తలుల కార్యములు 19:19).

దేవతారాధన ఆసియా మైనరు యందంతటను సామాజిక జనజీవితములో అల్లుకొని యుండింది. దేవతలకు అంకితము గావింపబడిన బల్యర్పణలు, పండుగలు, లేదా ఆట పాటలకు విరోధంగా నిలువబడుట బహిరంగ నేరమై యుండింది. కాబట్టి అశ్లీల పూజా సంబంధమైన శిష్టాచారములలో లేక బల్యర్పణల ఉత్సవములలో పాల్గొనుటకు క్రైస్తవులు నిరాకరించినప్పుడు వారు అన్యమతారాధికులుండిన సమాజముతో ఘర్షణ పడుచుండిరి. ఇంతేగాక, వారి పంటభూముల్లో పండిన పంటను బహిరంగముగా సంతల్లో అమ్మకము చేయుట లేదా పాదరక్షలు లేక కుమ్మరి పాత్రలు అమ్ముట వంటి చిన్న చిన్న వ్యాపారాలు సాగించుట క్రైస్తవులకు కష్టతరమయ్యింది.

పేతురు ఎరిగి యుండిన ప్రపంచంలో క్రైస్తవ్యము క్రొత్తదిగాను వింతైనదిగాను ఉండింది. వారు ఎంతగా ప్రయాసపడినా, ప్రజల కళ్లల్లో పడకుండా తమ్మునుతాము కాపాడుకొనుటకు విశ్వాసులు కష్టముల నెదుర్కొనుచుండిరి. ఆ యా ప్రాంతాల్లో హేతువు వివరింపబడజాలని దొంగతనము లేదా మరణము సంభవించినపుడెల్లా, అన్యమతారాధికులు పట్టణములోనికి ప్రవేశించిన ఈ క్రొత్త మతమునే నిందించుచుండిరి. క్రైసవులే, నిస్సంశయంగా, ఇటువంటి వాటికి మూలకారణమై యున్నారని వారు చెప్పుచుండిరి. భూకంపము సంభవించినపుడు లేదా కరవు ఏర్పడినప్పుడు, క్రైస్తవులు దేవతారాధనలను పట్టించుకొనడం లేదని నింద మోపుట వారికి ఎంతో సులభమైన విషయమయ్యింది. విశ్వాసులు ఎదుర్కొనుచుండిన శ్రమ, పేతురు మొదటి పత్రికలోని ప్రధానాంశము, విశ్వసులు జీవించుచుండిన ప్రపంచము యొక్క సందర్భమునుబట్టి చూస్తే, కొంత బ్రతికి బయటపడు ఊపిరి పీల్చుకొనుచున్నది.

## రచనా తేది మరియు స్థలము

పేతురు ఈ పత్రికను వ్రాయుచుండినప్పుడు ఎచ్చోట ఉండియుండవచ్చునో యని ఈ పత్రిక తెలియజెప్పుచున్న ఒకే ఒక్క సూచన 5:13లో కలదు, "బబులోనులో మీ వలె ఏర్పరచబడిన ఆమెయు, ... మీకు వందనములు చెప్పుచున్నారు," పేతురు 'బబులోను' అని పిలుచుచున్న స్థలములో ఉండెనని ఈ వాంగ్మూలము ద్వారా అర్థంచేసుకొనుట సహజ విధానమై యున్నది. పేతురుతో కూడ ఆ స్థలములో ఉండినవారు తమ అభివందనములు తెలియజెప్పుచున్నారని అర్థమౌతుంది (5:13పై గల వాఖ్యానము చూడుము). బబులోను అనేది ప్రఖ్యాతిగాంచిన యూఫ్రటీసు నది సమీపమున ఉండిన ఒక పట్టణము యొక్క నామమై యుండింది, ఈ పట్టణం క్రీ.పూ. 587లో యెరూషలేమును నాశనం చేసిన సామ్రాజ్యమునకు కేంద్రమై యుండి యూదీయ ప్రజలను చెరగా పట్టుకొనిపోయింది. కాబట్టి "బబులోను" అనగానే ప్రఖ్యాతి గాంచిన ఈ పట్టణమే మొదట గుర్తుకు రావడం జరుగుతుంది. ఏది ఏమైనా, ఈ నామమును అక్షరార్థంగా తీసుకొనుటలో సమస్యలున్నాయి.

మొదటిది, రోమా సామ్రాజ్యములోని పశ్చిమ భాగముతో, ప్రాచ్య భాగముతో కాదు, పేతురుకు సంబంధమును జోడించుటలో ఆది సంఘము యొక్క సాంప్రదాయము

ఏకరీతిగలదై యున్నది. బబులోను పట్టణం దూర ప్రాచ్యంలో ఉండింది. దీనికి తోడుగా, ప్రాచీన ప్రపంచంలో నుంచి లభించు నిదర్శనము కొరతయై ఉండుటనుబట్టి, పేతురు తన పత్రికను రచించిన నాటికి బబులోను ఎక్కువగా పేరుగాంచిన గ్రామాన్ని మించింది కాదని అగుపిస్తుంది.[8] ప్రకటన 18:2లో అపొస్తలుడైన యోహాను రోమా ప్రభుత్వ పతనమును ప్రస్తావించినప్పుడు బబులోను హోదాను వినియోగించిన విషయాన్ని మనము యింకా కొంచెం లోతుగా యోచించినప్పుడు, పేతురు తన మొదటి పత్రికలో ప్రస్తావించుచున్న బబులోను అక్షరాలా అదే స్థలమో కాదో అనే విషయంలో మనము ఆశించినంత నమ్మకం మనకు లభించదు. వారు పాత నిబంధనతో సుపరిచితులై యుండినందునుబట్టి, క్రైస్తవుల దృష్టిలో బబులోను, వైరము. దైవభక్తిలేనితనము, ఇంద్రియాసక్తి, మరియు నిర్దాక్షిణ్యమైన హింసలకు ఒక చిహ్నమై యుండింది.[9] ప్రకటన గ్రంథంలోని యోహాను వలె, రోమా పట్టణము నైతికంగాను ఆధ్యాత్మికంగాను బబులను పట్టణానికి సమానమైనదై యుండిందని పేతురు తెలిసికొనినట్లు స్పష్టమౌతుంది. మనము 'ది బిగ్ యాపిల్' అనగనే న్యూయార్క్ నగరాన్ని గుర్తుకు తెచ్చుకొనునంత సులభంగా పేతురు పత్రిక పాఠకులు బబులోనును రోమా పట్టణంతో పోల్చుకొని గుర్తుకు తెచ్చుకొని యుందురు.

ఇదే సందర్భంలో మనము మరొక విషయాన్ని గమనించవచ్చు. అదేమనగా, సంస్కరణ మహోద్యమము కొనసాగుచుండిన రోజుల్లో, రోమన్ కథోలిక్కు మతము యెడల వారు కలిగియుండిన ఆవేశపూరితమైన ద్వేషంతో. పేతురు ఎన్నడును రోమా పట్టణానికి రాలేదని వాదిస్తూ, గనుక అతడు తొలి పోప్ అయుండినాడను అంశాన్ని అపఖ్యాతి పాలుజేయుటకు వెదకుచుండిన వారుండిరి. అదే కాలంలో 1 పేతురు 5:13లోని "బబులోను" అను మాటను అక్షరార్థంగా పరిగణించినవారు కూడ ఉండిరి గనుక పేతురు తన మొదటి పత్రికను మొదటి శతాబ్దము నాటి ప్రపంచము యొక్క ప్రాచ్య భాగము నుంచి రచించాడని వారు చెప్పుచుండిరి. ఈ దృష్టికోణం నేటి ఆధునిక కాలము వరకు కూడ కొన్ని ప్రదేశాల్లో కొనసాగింది. ఏది ఏమైనా, సంబంధిత రుజువు మాత్రం ఇందుకు వ్యతిరేకంగా ఉన్నది. ఇకపోతే ఇతర విషయాలతో పాటుగా సీల మరియు మార్కు (5:12, 13) అనునవి పాశ్చాత్య సంఘమునకు సంబంధించిన పేర్లు అని మనము గమనించవచ్చు. సంఘము నెలకొనిన తొలి నాలుగు శతాబ్దముల కాలములోని గ్రంథకర్తల సమష్టి సాక్ష్యము, వారు పేతురు మరణమును పేర్కొంటే మాత్రం, ఈ అపొస్తలుడు రోమా పట్టణంలోనే మరణించాడని రూఢిగా చెప్పును.

పేతురు మరియు పౌలు, నీరో చక్రవర్తి పరిపాలించుచుండిన రోజుల్లో, దాదాపు ఒకే సమయంలో హతసాక్షులయ్యారని సంఘ చరిత్రకారుడు యూసిబియస్ నాలుగవ శతాబ్దములో అర్థంచేసుకున్నాడు. చక్రవర్తియైన నీరో క్రీ.శ. 68లో ఆత్మహత్య చేసుకున్నాడు. పేతురు రోమా పట్టణంలో ఎంత కాలం గడిపాడో తెలిసికొనుట సాధ్యం కాదు, అట్లయునప్పటికిని ఆసియలోని క్రైస్తవులు అనుభవించుచుండిన శ్రమల గూర్చిన సమాచారమును సేకరించు నిమిత్తము అతడు రోమా పట్టణంలోనే ఉండాల్సిన అవసరం అతనికి ఏర్పడి యుండును. స్పష్టంగా తన పాఠకులు క్రైస్తవులైనప్పటి నుంచి అప్పటికే కొంత కాలం గడిచిపోయింది, హింసలు మొదలై అనేకులు మరణించుటకు అది చాలినదై యుండింది. ఈ హింసలు రోమా పట్టణం నుంచి మొదలుపెట్టబడినవని చెప్పుకొనుటకు ఎటువంటి సూచనయైనను

లేదు; ఇంత తొందరగా సామ్రాజ్యమందంతటను కొనసాగుచుండిన హింసలు లేకుండెను. ఏది ఏమైనా, ఈ క్రొత్త 'మార్గము' పట్ల స్థానికులు ప్రదర్శించుచుండిన అసహనము వలన క్రైస్తవులు సమాజ బహిష్కరణ మరియు ఆర్థిక ఒత్తిడులు ఎదుర్కొనుచుండిరనుటలో సందేహమేమియు లేదు. చివరగా, పేతురు సంబోధించుచుండిన సంఘములు తమ సొంత సంఘ పెద్దలను ఎన్నుకొనునంతగా పరిపక్వమగుటకు కొంత కాలం పట్టింది (5:1 చూడుము). తేది విషయం మనము కచ్చితంగా చెప్పలేము, కాని పేతురు మొదటి పత్రిక దాదాపు క్రీ.శ. 65లో రచింపబడిందని భావించుట మంచిదే.

## పత్రిక సమగ్ర నిర్మాణం

ప్రారంభ పలుకుల తదుపరి (1:1, 2), పేతురు తన సొంత మనస్సును మరియు తన పాఠకుల మనస్సులను తన అధీనం చొప్పున, వారు ఆ రోజుల్లో ఎదుర్కొనుచుండిన శ్రమల గుండా వారిని బ్రతికించి బయటకు తెచ్చిన విమోచన, నిరీక్షణ, మరియు వాగ్దానము వైపునకు మళ్లించుచున్నాడు. ఒక పదజాలము తరువాత మరొక పదజాలము వారు అంత్య కాలము, అనగా వారి నిరీక్షణ సిద్ధించు చివరి గడియ గూర్చి పర్యాలోచన చేయునట్లు వారిని ప్రేరేపించింది: "జీవముతో కూడిన నిరీక్షణ కలుగునట్లు" (1:3, 4), "అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము కలుగునట్లు మరల జన్మింపజేసెను" (1:3, 4), "కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగా నున్న" (1:5), "మీ ఆత్మల రక్షణ" (1:8, 9), "ఈ రక్షణ" (1:10, 11), "యేసు క్రీస్తు ప్రత్యక్షత" (1:13), "మీరు పరదేశులై యున్నంత కాలము" (1:17), "క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు" (1:18), "కడవరి కాలముల యందు" (1:20, 21), "మీ విశ్వాసమును నిరీక్షణయు దేవుని యందు" (1:20, 21).

ఈ పత్రికలోని మొదటి పెద్ద భాగము 1:3–2:10లో కలదు. క్రీస్తును ఆలింగనము చేసుకున్న ప్రజలు అనగా ఏమిటో, తన పాఠకులు తెలిసికొనవలెనని పేతురు ఆశించాడు. వారు క్రీస్తును ఎరుగక మునుపు, అజ్ఞానములో నివసిస్తూ, శరీరేచ్ఛలను అనుసరించుచుండిరి (1:14–16). క్రీస్తునందు వారు ఏర్పరచబడిన వంశము. దేవుని సొత్తైన ప్రజలు అయ్యారు (1:1, 2; 2:9, 10). వారు క్రొత్తగా జన్మించినవారై యున్నందు వలన, వారి జీవితము ఒక కార్యార్థ భారము, ఒక ఉద్దేశము, మరియు ఒక ధ్యేయము కలిగియుండింది. పూర్వపు నిరర్థకపు జీవితము నుంచి విడిపింపబడినవారై, ఇప్పుడు వారు ప్రభువుతో ఏకమగు సమయం కోసం ఎదురు చూచుచుండినవారయ్యారు.

ప్రభువు రాకడలో తన పాఠకులు కలిగియుండిన నిరీక్షణ గూర్చి వారికి మరొక పర్యాయము గుర్తుచేసిన మీదట, తన పాఠకులు సంపూర్తిగా క్రైస్తవుల వలె జీవించుటకు అవసరమగు మార్గనిర్దేశనము నిచ్చు మందలింపుల వైపు తన ధ్యాసను మళ్లిస్తున్నాడు. ఈ పత్రికలోని భాగము, అనగా 2:11–4:11, విధివాచకములతో నిండియున్నది, అవి యాకోబు తన పత్రికలో పేర్కొనినంత తరచుగా పేర్కొనబడినవి: "మంచి ప్రవర్తనగలవారై యుండుడి" (2:12); "ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడి యుండుడి" (2:13); "స్వతంత్రులై యుండుడి" (2:16); "అందరిని సన్మానించుడి" (2:17); మొదలగునవి. ఇదంతా కూడ ప్రభువు రాకడ గూర్చిన విషయం ఈ భాగంలో (2:12; 4:7)

మర్చిపోబడిందని కాదు. ప్రభువు రాకడ పునాదియై యుండింది గనుక పేతురు తన మందలింపులను దీని ఆధారంగానే వారికి తెలియజెప్పాడు. సరికదా, పేతురు తన పాఠకులు అనుభవించుచుండిన శ్రమల విషయం మర్చిపోయాడని కూడ కాదు (3:13, 14). విశ్వసనీయత నిమిత్తము ఇవ్వబడుచున్న నూతనపరచబడిన పిలుపునకు శ్రమ అనేది మూలాధారమై యున్నది (3:15).

పత్రికలోని చివరి భాగంలో, 4:12–5:11, అతడు 1:3–2:10లో పేర్కొనిన ప్రధానాంశములను మరొక పర్యాయం చర్చిస్తున్నాడు. శ్రమ అనేది నూతనపరచబడిన తీవ్రతతో మరొకసారి తలెత్తుచున్నది. 4:11, ఒక దస్తావేజు ముగింపులో సర్వసాధారంగా అగుపించు ఒక స్తుతిగీతముతో ముగియుచున్నది గనుక, మరియు 4:12–5:11లో గల భాష శ్రమలు తీవ్రంగా ఉండినవని సూచిస్తుంది గనుక, పేతురు ఈ మొదటి పత్రికను 4:11తోనే ముగించగోరుచుండెనని కొందరు సూచిస్తున్నారు. ఈ పత్రికకు సంబంధించినవి రెండు పాఠాంతరములుండెనని ఒక పండితుడు చెప్పుచున్నాడు. మొదటి పాఠాంతరము చెప్పుకోదగినంత సామాన్య శ్రమలు సహించిన క్రైస్తవుల నుద్దేశించినదై యుండింది. ఈ విశ్వాసులకు 1 పేతురు 1:1–4:11 ఇవ్వబడింది.[10] రెండవ పాఠాంతరము తీవ్రమైన శ్రమలు సహించిన క్రైస్తవుల కొరకు వ్రాయబడింది. వారికి 1 పేతురు 1:1, 2 మరియు 1 పేతురు 4:12–5:14 భాగము ఇవ్వబడింది. పేతురు ఈ పత్రికను ముగించి ప్రక్కనబెట్టిన తరువాత, తన పాఠకుల విషయంలో క్రొత్తగా చెలరేగిన భయంకరమైన శ్రమల గూర్చిన అదనపు సమాచారం ఆయనకు లభించిందని ఇతరులు తర్కించారు. కాబట్టి పేతురు తన రచనను కొనసాగిస్తూ 4:12–5:11లోని భాగాన్ని ఒక తదనంతర రచనగా చేర్చాడు.[11] ఈ రెండు సలహాలు సహితం యోచించుటకు యోగ్యమైనవే అయినప్పటికి, ఏదైన ఒక సంపూర్ణ నిశ్చితమైన తుది అభిప్రాయమును ఏర్పరచుకొనుటకు, పేతురు ఎటువంటి పరిస్థితులలో తన రచనను చేసాడో ఆ పరిస్థితుల గూర్చిన మన ఎరుక చాలా వరకు పరిమితమైనదై యున్నది. ఈ పత్రికలో దీనికి ముందు అగుపించని తీవ్రతతో, పేతురు పాఠకులు అనుభవించుచుండిన శ్రమలను 1 పేతురు 4:12–5:11 మనముందుంచుచున్నదని స్పష్టమౌతుంది.

ఒక క్రైస్తవుడుగా శ్రమల ననుభవించుటకు వారిలో ఏ ఒక్కరైనను సిగ్గుపడకూడదని పేతురు తన పాఠకులకు అభయమొసగాడు (4:16). “క్రైస్తవుడు” అను మాట క్రొత్త నిబంధనలో వ్రాయబడి యున్న సందర్భములలో ఇదొకటి (అపొ 11:26; 26:28 చూడుము) ఇటువంటి బాహ్య ఒత్తిడులు ఎదురయ్యే పరిస్థితులలో క్రైస్తవులు ఎలా ప్రతిస్పందించాలి? “సత్ప్రవర్తన గలవారై నమ్మకమైన సృష్టికర్తకు తమ ఆత్మలను అప్పగించుకొని” ప్రతిస్పందించాలి (4:19). అపొస్తలుడు సంఘ పెద్దలకు సహాయకరముగా నుండు ఆదేశపూర్వక పదములను చేర్చుచున్నాడు (5:1–4), అణకువ మరియు నిశ్చలశక్తి గూర్చి తన పాఠకులను హెచ్చరిస్తున్నాడు (5:5–11), మరియు తన పత్రికను ఒక ముగింపుకు తెచ్చాడు (5:12–14). పత్రికను విశ్లేషణ గావించుటకు ఈ క్రింది సంక్షిప్త వర్ణన సహాయకరముగ ఉంటుంది.

## సంక్షిప్త వర్ణన

I. అభివందనములు: ఆత్మ చేత పరిశుద్ధపరచబడినవారికి (1:1, 2)

II. రక్షణ, విశ్వాసమునకు ఫలితం (1:3–2:10)

A. "జీవముతో కూడిన నిరీక్షణ కోసం మరల జన్మింపజేయబడితిరి" (1:3–5)

B. "నానావిధ పరీక్షల చేత విసిగిపోవుట" (1:6–9)

C. ప్రవక్తల చేత పరిచారము చేయబడుట (1:10–12)

D. పరిశుద్ధ జనము (1:13–16)

E. మిమ్మును మీరు భయముతో సమాళించుకొనుట (1:17–21)

F. అక్షయ బీజము నుండి పుట్టితిరి (1:22–25)

G. "క్రొత్తగా జన్మించిన శిష్యులను పోలినవారై" (2:1–3)

H. క్రీస్తు, సజీవమైన రాయి; క్రైస్తవులు, ఆత్మ సంబంధమైన ఒక ఇల్లు (2:4–8)

I. చీకటిలో నుంచి వెలుగులోనికి పిలువబడితిరి (2:9, 10)

III. దేవుని బిడ్డల వలె శ్రమలనుభవించుట (2:11–4:11)

A. "పరదేశులు మరియు యాత్రికులు" (2:11, 12)

B. లోబడుట: క్రైస్తవ జీవితంలో అత్యంత ప్రాధాన్యమైన అంశము (2:13–3:7)

1. ప్రభుత్వ అధికారులకు లోబడుట (2:13–17)

2. యజమానులకు లోబడుట (2:18–20)

3. సిలువ మీద నున్న యేసు లోబడుచున్నాడు (2:21–25)

4. భార్యలు తమ భర్తలకు లోబడుట (3:1–6)

5. భర్తలు తమ భర్యలను సన్మానించుట (3:7)

C. నీతి నిమిత్తము శ్రమనొందువారికి గల దీవెన (3:8–17)

1. దేవుని దీవెనలు ఆశించు పరిశుద్ధ జీవితము (3:8–12)

2. క్రీస్తును మీ హృదయములలో పవిత్రీకరించుకొనుట (3:13–17)

D. క్రీస్తు మన పాపముల కోసం మరణించాడు (3:18–22)

E. శరీరమునకు విరోధముగా మిమ్మును మీరు సన్నద్ధము చేసికొనుట (4:1–3)

F. అన్యమతారాధికుల జవాబుదారీతనము (4:4–6)

G. అంతము సమీపముగా నున్నది (4:7–11)

IV. క్రీస్తు శ్రమలను పంచుకొనుట (4:12–5:11)

A. క్రీస్తు శ్రమలను పంచుకొనుట (4:12–16)

B. నమ్మదగిన సృష్టికర్తకు ఆత్మను అప్పగించుకొనుట (4:17–19)

C. పెద్దలకివ్వబడిన ప్రోత్సాహము (5:1–4)

D. వినయమును ధరంచుకొనుట (5:5–8)

E. ప్రపంచమందంతటను గల మీ సహోదరులు (5:9–11)

V. ముగింపు వ్యాఖ్యానము (5:12–14)

## అన్వయము

పేతురు వ్రాసిన మొదటి పత్రిక వారి జీవితములను ఎలా ప్రభావితం చేస్తుందో, వారి విశ్వాసమును ఎలా బలపర్చుతుందో, మరియు వారు పాపమును విడిచిపెట్టి నీతిమంతమైన జీవితము జీవించునట్లు వారికి ప్రోత్సాహకమును ఎలా అనుగ్రహిస్తుందో తెలిసికొనవలెనని క్రైస్తవులు ఆశిస్తారు. ఇవ్విధమైన పాఠములు పేతురు మొదటి పత్రిక యొక్క మూల గ్రంథ పాఠంలో నుంచి ఒక వచనం తరువాత మరొక వచనం, నిజానికి, మాట వెంబడి మాటలో వెలువడుచున్నవి. ఇంకా, పత్రిక అంతటిని ఒక మొత్తంగా పరిశీలనపూర్వకంగా పరీక్షించుట ద్వారా పేతురు మొదటి పత్రికలోని పాఠములు మనకు చక్కగా విశదమౌతాయి.

### ప్రభువు రాకడ

క్రొత్త నిబంధన గ్రంథకర్తలలో ఏ ఒక్కరైనను ప్రభువు రాకడకు సహకరించుచున్నట్టు సంభవించు సంఘటనల గూర్చి వివరణాత్మకమైన వివరములలోనికి వెళ్లలేదు. విశేషంగా, ప్రభువు రాకడ గూర్చి క్రైస్తవులు నింపాదిగాను ఆలోచనాపూర్వకంగాను యోచింపవలెనని పేతురు మరియు ఇతరులు వారిని విన్నవించుచున్నారు.

(1) ప్రభువు తిరిగి వచ్చును గనుక, జీవితములో ఎదురయ్యే నైరాశ్యములు, చింతలు, మరియు ఆశాభంగములను సులభంగా సహించవచ్చును. ఈ దేహము వయస్సుమళ్లినదైనప్పుడు, పాపమును ప్రక్కనబెట్టుటకు కష్టమైనప్పుడు, ప్రపంచంలో ద్వేషము మరియు కటువైన మనస్సు అతిగా ఉన్నప్పుడు, సమస్తము అంతమౌతుంది. జీవితములో ఎదురయ్యే పరీక్షలు తాత్కాలికమైవే. క్రీస్తు నందు విశ్వసించువారి యెదట నిత్యత్వము తాండవమాడుచున్నది (1:6).

(2) ప్రభువు తిరిగి వచ్చును గనుక, ఒకడు అవసరములో నున్న తన పొరుగువానికి సహాయం చేస్తున్నాడా లేదా అనేది అంతగా పట్టించుకోదగ్గ అంశమై యుండదు. ఒకడు సత్యము పలుకుచున్నడా లేదా మరియు వాడు ఇతరుల యెడల న్యాయంగా వ్యవహరిస్తున్నాడా లేదా మొదలగు విషయాల గూర్చి శ్రద్ధ వహించాల్సిన అవసరముండదు. జీవితము దానికి గల ఒక లక్ష్యం వైపు ముందడుగు వేస్తూవున్నందువలన దానికొక అర్థం మరియు నిర్దిష్టమైన దిశ ఉన్నది.

(3) ప్రభువు తిరిగి వచ్చును గనుక, ఈ లోక వ్యవహారాలన్నింటిలోను దేవుని హస్తం సూటిగా కలుగజేసుకొంటున్నదనే అభయం క్రైస్తవులు కలిగియున్నారు. ఆయన తన పిల్లలను విడిచిపెట్టడు, సరికదా ఎన్నడును ఎడబాయడు (5:7). క్రైస్తవులు క్రీస్తు యొక్క మొదటి రాకడకును రెండవ రాకడకును మధ్య నున్న కాలములో జీవిస్తున్నారు. రాజ్యము వారి మధ్య ఉన్నది, అట్లయినను యికముందు బయలుపరచబడనై యున్న రాజ్యమొకటున్నది.

### శ్రమ మరియు సంతోషము

కొన్ని పర్యాయములు అమాయకులు ఎందుకు శ్రమలననుభవిస్తారో, పేతురు రచించిన మొదటి పత్రిక గాని, ఆ మాటకొస్తే బైబిలులోని ఇతరమైన ఏ పుస్తకమైనగాని వివరణాత్మకమైన వివరమును ఇచ్చుటలేదు. ఎలానైతేనేమి ఈ పత్రిక క్రైస్తవులు యోచించుటకు కొన్ని సూచనలిచ్చుచున్నది.

(1) ఆ యా విషయాల్లో వారు చేసిన తప్పు ఏదియును లేనప్పటికిని ఈ లోకము సాతాను ప్రభావం క్రింద ఉన్నందు వలన మంచివారు శ్రమలననుభవిస్తారు. దుష్టుడు ఆత్మలను కబళించాలని వెదకుచుండును (5:8). కాబట్టి లోకములోని అధిక సంఖ్యాకులు వాని వశీకరణమునకు మంత్రముగ్ధులౌతున్నారు. దుష్టునికి లొంగిపోయినవారు, యేసు క్రీస్తు యొక్క మంచితనమునకు వారి జీవితములను అంకితము చేసుకున్నవారిని వ్యతిరేకిస్తూ వారిని హింసించుచున్నారంటే, అందులో ఆశ్చర్యమేమియు లేదు.

(2) కొంత శ్రమ పాపము వలన కలుగు ఒక సూటియైన పర్యవసానమై యున్నది. విషయము ఇలా వున్నప్పుడు, క్రైస్తవులు మారుమనస్సు నొందవలెను. అప్పుడు దేవుడు, కరుణాసంపన్నుడై యున్నవాడు, క్షమిస్తాడు. కొన్ని సందర్భములలో, దేవుని బిడ్డలు మారుమనస్సు నొంది ఆయన వైపు మళ్లినప్పుడు, ఈ జీవితములో ఎదురయ్యే శ్రమ దేవుని చేత ఎత్తివేయబడుతుంది. తన పాఠకులు ఎన్నడును తప్పు చేయుట వలన బాధపడకుండుటకు తగినట్లుగా జీవించుచుండవలెనని పేతురు వారిని విన్నవించుకుంటున్నాడు (2:11, 12; 4:15, 16).

(3) క్రైస్తవులు శ్రమలననుభవించినప్పుడు, వారు యేసు ప్రదర్శించిన మాదిరిని అనుసరిస్తారు. యేసు లోకములోని సమస్త మానవాళి పక్షంగా శ్రమ ననుభవించాడు (2:24). సమస్త మానవులు యేసు క్రీస్తునందు విశ్వసించునట్లు ఆయనను వెంబడించువారు ఆయన శ్రమలలో పాలు పంచుకొనవలెననుటలో అర్థమున్నది.

**పేతురు గూర్చి సరదాగా చెప్పుకొనబడు ఒక కథ**

ఒక కలగన్న క్రైస్తవుని గూర్చిన ఆకర్షణీయమైన కథ ఒకటున్నది. దేవదూత అతనిని పరలోక పర్యటనకు తీసికొని వెళ్లుచుండెను. వాడు నడిచివెళ్తూ, కనబడుచుండిన దృశ్యములను పొగడుతూ, దేవుని స్తుతిస్తున్నాడు, ఇంతలో వాని కుడి ప్రక్కన కొందరు గుమికూడియున్నట్టు గమనించాడు. “వీరంతా ఎవరయ్యా, వారందరు చుట్టుముట్టి యున్న ఆ వ్యక్తి ఎవరు?” అని దేవదూతను అడిగాడు. అందుకాదూత, “మాటలాడుచున్న ఆ మనిషిని నీవు చూస్తూన్నావు కదా, అతడే అపొస్తలుడైన పౌలు. యేసు క్రీస్తు ద్వారా వెల్లడింపబడిన దేవుని యొక్క ఆశ్చర్యకరమైన కృపను అతడు వివరిస్తున్నాడు” అన్నాడు. అప్పుడాక్రైస్తవుడు, “ఈ సమూహమంతా పండితోత్తములుగాను నీతిమంతులుగాను ఉన్నారు. నేను వారి కోవకు చెందను” అని తన మనస్సులో అనుకున్నాడు.

ఇద్దరూ కలిసి యింకొంచెం ముందుకెళ్లారు, అప్పుడు అతని ఎడమ ప్రక్కన ఉండిన ఒక ఉపాధ్యాయుని చుట్టూర మరొక గుంపు కూడుకొని యున్నట్టు గమనించాడు. కాబట్టి, “వీరంతా ఎవరు?” అని అతడాదూతను ప్రశ్నించాడు. “మాటలాడుచున్న అతడు అపొస్తలుడైన యోహాను. అతడు యేసు రొమ్మున ఆనుకొని యుండిన ఆ నాటి రాత్రి గుర్చి స్మరణకు తెచ్చుకొనుచున్నాడు. దేవుడు తన ప్రజల్లో ప్రతి ఒక్కరి యెడల కలిగియున్న ప్రేమను గూర్చి అతడు అక్కడ చేరినవారందరితో చెప్పుచున్నాడని” దూత బదులు పలికాడు. అందుకాక్రైస్తవుడు ముందడుగు వేస్తూ, వీరంతా భక్తిపరులు మరియు మంచివారై యుండిరి. గనుక అతడు ఈ గుంపుకు కూడ చెందకపోవచ్చునని అనుకున్నాడు.

ఇద్దరూ కలిసి యింకా కొంచెం ముందుకు వెళ్లినపుడు, మూడవ గుంపును చూసాడు.

మళ్లీ అదే ప్రశ్న, "అయ్యా, వీరంతా ఎవరు?" అందుకాదూత, "అతడు అపొస్తలుడైన పేతురు. అతడు ప్రభువును అప్పగించిన ఆ నాటి రాత్రి గూర్చి ఈ జనానికి తెలియజెప్పుచున్నాడు" అన్నాడు. అప్పుడాక్రైస్తవుడు తన మనస్సులో, "అయితే నేనిక్కడే నిలబడిపోతాను. పేతురు చెప్పుచున్న విషయంతో నేను సంబంధం కల్పించుకొనగలనని" అనుకున్నాడు. ఈ కథ ఆకర్షణీయమైనదే, కాని అది క్రైస్తవులు అపొస్తలుడైన పేతురు యొక్క విశ్వాసం మరియు సందేహం, ఉత్సుకత మరియు బలహీనత గూర్చి పారవశ్యకమైన కొన్ని సంగతులను వివరించుచున్నది.

---

సూచనలు

[1]ఈ విధంగా అర్థవివరణ చెప్పుట, Frank L. Cross, *1 Peter: A Pascal Liturgy* (London: A. R. Mowbray & Co., Ltd., 1954) చేత రచింపబడిన ఇతరమైన వాటితోపాటు, ముందంజవేసినదై యుండింది. ఈయనగారి అనుచరులు పరిమితమైన సంఖ్యలో ఉండిరి. [2]John H. Elliott, ''The Rehabilitation of an Exegetical Step-Child: 1 Peter in Recent Research,'' *Journal of Biblical Literature* 95 (June 1976): 243-54. 1976 తరువాత ఈ పత్రికపై శ్రేష్ఠమైన అనేక వ్యాఖ్యానములు రచింపబడినవి. [3]ఆది సంఘము యొక్క సాక్ష్యము కొరకు, J. Ramsey Michaels, *1 Peter,* Word Biblical Commentary, vol. 49 (Waco, Tex.: Wood Books, 1988), xxxii చూడుము. [4]పేతురు రోమా పట్టణంలో మరణించాడనుటకు గల రుజువు తొలి రోజుల నాటిది మరియ బలమైనదై యున్నది. పేతురు రోమా నగరంలో హతసాక్షి అయ్యాడని రోమా వాస్తవ్యుడైన క్లెమంతు సూచించాడు (*1 Clement* 5.4). ఇగ్నేషియస్ కూడ ఇదే విషయాన్ని సూచించాడు (lgnatius *Romans* 4.2). ఇదే విషయంలో యూసిబియస్ Gaius of Rome and Dionysius of Corinth లను ప్రస్తావించాడు (Eusebius *Ecclesiasical History* 2.25). [5]ఈ ఉత్తరమును తీసికొని వెళ్లినది సీలయే, కాని పేతురు చెప్పుచుండగా లిఖించిన లేకకుడు కాదని చెప్పుటకు Wayne A. Grudem బలమైన ఒక హేతువును చూపించాడు (Wayne A. Grudem, *The First Epistle of Peter: An lntroduction and Commentary,* Tyndale New Testament Commentaries, vol 17 [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988], 23-24). పేతురు చెప్పుచుండగా ఈ పత్రికను లిఖించినవాడు సీలయే అని ఒప్పిదముగా వాదించాడు. అది సీలయే కావచ్చు లేదా మరొకరు ఎవరో కావచ్చు, ఎలాగైతేనేమి అపొస్తలునికి ఒక లేఖకుడు అందుబాటులో ఉండినాడని పేతురు మొదటి పత్రికకును కొయినె గ్రీకు భాషా శైలికిని మధ్య గల సమీప పోలికలు స్వత:స్సిద్ధంగా చూచిస్తున్నాయి. గలిలయకు చెందిన ఒక జాలరి సమయము లేదా పేతురు మొదటి పత్రికలో స్పష్టమగుచున్న భాషా శైలి యొక్క గొప్ప నేర్పరితనము వంటి ఇతర వనరులను చేజిక్కించుకొనుట సంభావ్యమని అగుపించుట లేదు. (Edward Gordon Selwyn, *The First Epistle of St. Peter: The Greek Text, with Introduction, Notes, and Essays,* Thornapple Commentaries, 2d ed. [London: Macmillan & Co., 1947; reprint Grand Rapids, Mich.: Baker Book House, 1981], 11-16.) [6]ఈ పత్రిక రచయత పేతురు అయియుండజాలదని చెప్పుటకు, విమర్శకుసు 2 పేతురు 1:16–18లో పేతురు పేర్కొనుచున్న రూపాంతర సాదృశ్యమును ఒక నిదర్శనముగా తీసికొనుచున్నారనే విషయం ఆసక్తికరమైనదై యున్నది. ఇటువంటి సంఘటనను అపొస్తలుడు సువార్తలలో నుంచి తీసికొని దానిని కృత్రిమంగా చేర్చియుండడని వారు వాదిస్తారు. అయితే ఇట్టి విమర్శకులు ఒకే పర్యాయము రెండు విషయాలను చెప్పజాలరు. [7]అపొస్తలుల కార్యముల గ్రంథమును రచించిన రచయిత కంటె ముందుగానే, పౌలు రచించినట్లు అగుపించుచున్నందు వలన, క్రొత్త నిబంధనలో ఒక విధంగా అపొస్తలుల కార్యముల పుస్తకం పేతురు గూర్చిన చివరి ప్రస్తావనయై యున్నది. ఏది ఏమైనా, అపొస్తలుల కార్యములలోని కథ విప్పబడుచున్న విశేషభాషలో, పేతురు తన పత్రికలలో ప్రస్తావింపబడినాడని చర్చింపబడుచున్న కాలము, అపొస్తలుల కార్యములు 15వ అధ్యాయం తరువాతి కాలమై యున్నది. [8]Strabo *Geography* 16.1 5.[9]జెకర్యా 5:5–11లోని, "దోషమూర్తి" ఒక సీసపుబిళ్లలో ఉంచబడి ఇద్దరు స్త్రీల చేత "షీనారు దేశమునకు" మోసికొనిపోబడింది. షీనారు దేశం, అనగా, బబులోను ఇశ్రాయేలులో నుంచి బాగుగా కడిగివేయబడిన సమస్త దుర్మార్గతకు అనువైన స్థలమైయుండింది. [10]C. F. D. Moule, ''The Nature and Purpose of 1 Peter,'' *New Testament Studies* 3 (November 1956): 10.[11]ఉదాహరణమునకు, J. W. C. Wand, *The General Epistles of St. Peter and St. Jude* (London: Methuen & Co., Ltd., 1934), 13 చూడుము.